

మెకానిక్‌కు ఆర్థిక సహాయం

విశాలాంధ్ర - పలాస : పలాస కాశీబుగ్గ మున్సిపాలిటీ పలాస ఉలాసపేటకు చెందిన బైక్ మెకానిక్ చింతాడ నిరంజన్ ఇటీవల ప్రమాదంకు గురవడంతో కాళ్లు, చేతులకు గాయాలై చికిత్స పొందుతున్నాడు. ఈ సమాచారం తెలుసుకున్న సిద్ధి విఘ్నేశ్వర మెకానిక్ సంక్షేమ సంఘం గౌరవ అధ్యక్షులు దువ్వాడ శ్రీకాంత్ ఆధ్వర్యంలో సభ్యులు నిరంజన్ కుటుంబాన్ని పరామర్శించి సంఘం తరుపున 16,000 రూపాయల ఆర్థిక సహాయం అందించారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షులు, బేవర చిన్నబాబు, వెరిచర్ల శంకర్, బోయన రాజు, పన్నీరు బాను, సైన రంగా, హేమ కుమార్, డొక్కర రాజారావు, పులారి దుర్యోధన, మల్లా వినయ్‌లు పాల్గొన్నారు.

బీవీ చంద్రశేఖర్‌రావుకు సత్కారం

విశాలాంధ్ర - శ్రీకాకుళం టౌన్ : గుంటూరుకు చెందిన విశ్వసంపద, వెల్ఫేర్ అసోసియేషన్ సంస్థల ద్వారా సేవా కార్యక్రమాలు చేవడుతున్న అగ్రిగోల్డ్ కష్టమర్స్ అండ్ ఏజెంట్స్ వెల్ఫేర్ అసోసియేషన్ రాష్ట్ర గౌరవ ఉప ప్రధాన కార్యదర్శి డాక్టర్ బీవీ చంద్రశేఖర్‌రావుకు ఇటీవల హైదరాబాద్ గ్లోబల్ హ్యూమన్ రైట్స్ ట్రస్ట్ గౌరవ డాక్టరేట్ ప్రదానం చేసిన సందర్భంగా చంద్రశేఖర్ రావును అగ్రిగోల్డ్ కష్టమర్స్ అండ్ ఏజెంట్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో శ్రీకాకుళం శాఖ ఆధ్వర్యంలో ఘనంగా సత్కరించారు. స్థానిక ఎన్ఆర్ దాసరి క్రాంతి భవన్‌లో శనివారం నిర్వహించి జిల్లా అగ్రిగోల్డ్ బాధితుల సదస్సు సందర్భంగా చంద్రశేఖర్‌రావుకు ఘనంగా సత్కరించారు. పలు సేవా కార్యక్రమాలతోపాటు అగ్రిగోల్డ్ బాధితుల పక్షాన నిరంతరం పోరాడుతున్న బీవీ చంద్రశేఖర్‌రావుకు సన్మానించడం సమంజసమని పలువురు వక్తలు కొనియాడారు. ఈ కార్యక్రమంలో సీపీఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి, అగ్రిగోల్డ్ కష్టమర్స్ అండ్ ఏజెంట్స్ వెల్ఫేర్ అసోసియేషన్ రాష్ట్ర గౌరవాధ్యక్షులు ముప్పాళ్ల నాగేశ్వరావు, అసోసియేషన్ జిల్లా గౌరవాధ్యక్షులు సనపల నర్సింహులు, రాష్ట్ర ఉపాధ్యక్షులు వి. గోవిందరావు, జిల్లా అధ్యక్షులు జయసింహ మహిళా కార్యదర్శి ఆరెలమ్మ, జిల్లా కార్యదర్శి గంగు శ్రీనివాసరావు, సహాయ కార్యదర్శి మొజ్జాడ యుగంధర్, జిల్లా ప్రధాన కార్యదర్శి కే. శ్రీనివాసరావు పెద్ద సంఖ్యలో అగ్రిగోల్డ్ అసోసియేషన్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

కార్గో ఎయిర్‌పోర్టు నిర్మాణంపై ఉద్దాన ప్రజల్లో వ్యతిరేకత

విశాలాంధ్ర - పలాస/మందస : శ్రీకాకుళం జిల్లా పలాస నియోజకవర్గం మందస, పలాస, వజ్రపుకొత్తూరు మండలాల పరిధిలో ఉన్న ఉద్దాన ప్రాంతంలో కార్గో ఎయిర్‌పోర్టు నిర్మాణం కోసం 1394 ఎకరాల విస్తీర్ణం గల భూములను అధికార యంత్రాంగం గుర్తించడం పట్ల ఉద్దాన ప్రాంత ప్రజల్లోను, రైతాంగంలో తీవ్ర వ్యతిరేకత వ్యక్తమవుతుంది. విమానాశ్రయం ఏర్పాటుకు నిరసనగా గ్రామాల్లో శనివారం రైతాంగంతో సమావేశాలు నిర్వహిస్తున్నారు. రైతాంగంతో కనీసం చర్చించకుండా ఏక పక్షంగా రైతాంగం జీవనాధారమైన భూములు విమానాశ్రయం కోసం గుర్తించడం పట్ల అగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఉద్దాన ప్రాంతంలో పండిస్తున్న జీడి, కొబ్బరి, మామిడి, పనస వంటి పంటలకు గిట్టుబాటు ధర లేదు. అంతర పంటలకు కూడా గిట్టుబాటు ధర లేదు. గిట్టుబాటు ధర కోసం ఎన్ని ఉద్యమాలు చేసినా పాలకులకు కనికారం తమ పట్ల లేదని రైతులు, ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఉద్దాన ప్రాంతంలో కిడ్నీ వ్యాధి ప్రబలి గత దశాబ్ద కాలంలో వేలాది మంది మరణించారు. కిడ్నీ వ్యాధితో మరణిస్తున్న కుటుంబాలకు పాలకవర్గాలు ఆర్థిక భరోసా కల్పించడం లేదు. కిడ్నీ బాధితులకు సామాజిక పింఛన్లు పూర్తి స్థాయిలో అందడం లేదని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. 2018 సంవత్సరంలో తిత్లీ తుఫాను వల్ల ఉద్దానవనం పంటలు ధ్వంసమవ్వడంతో రైతాంగం నిరాశ్రయాలయ్యారు. తుఫాను బాధిత రైతాంగానికి 50శాతం వరకు నష్ట పరిహారం పాలక వర్గాలు ఇప్పటి వరకు అందించలేదని, పంటలు అభివృద్ధి కోసం ప్రోత్సహించడం లేదని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అధిక వడ్డీలకు అప్పులు చేసి జీవనాధారమైన పంటలు అభివృద్ధి కోసం శ్రమ పడుతున్నామని అప్పుడప్పుడు ప్రకృతి కన్నెర్రకు పంటలు ధ్వంసం అవుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. కిడ్నీ ప్రభావిత ప్రాంతాలకు శుద్దజలం అందివ్వడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఉద్దానం ప్రాంతం సమస్యలు రైతాంగం ప్రజలు పడుతున్న కష్టాలను గుర్తించకుండా కార్పొరేట్ శక్తులకు ఉద్దాన భూములు దారాదత్తం చేసేందుకు కార్గో ఎయిర్‌పోర్టు పేరుతో భూములు గుర్తించడం పట్ల ఉద్దాన ప్రజలు తీవ్ర అగ్రహంతో ఉన్నారు. తక్షణమే ఈ ప్రతిపాదన ప్రభుత్వం విరమించుకోవాలని కోరారు.

సత్యసాయి జయంతి వేడుకల్లో పాల్గొన్న ఎమ్మెల్యే బగ్గు

విశాలాంధ్ర - నరసన్నపేట : శ్రీ సత్యసాయి బాబావారి 99వ జయంతి వేడుకల్లో ఎమ్మెల్యే, బగ్గు రమణమూర్తి-సుగుణమ్మ దంపతులు శనివారం పాల్గొన్నారు. ఈ సందర్భంగా మండలంలోని కిళ్లాం గ్రామంలోని సత్యసాయి మందిరంలో ఎమ్మెల్యే, రమణమూర్తి దంపతులు బాబావారికి ప్రత్యేకంగా పూజలు నిర్వహించారు. అనంతరం ఆయన పేదలకు దుప్పట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో డిసిసిబి మాజీ ఛైర్మన్, డోల జగన్మోహనరావు, టిడిపి నాయకులు, శిమ్మ చంద్రశేఖర్, ఖైరి భాస్కరరావు, ఆర్.బి.రామన్న తదితరులు పాల్గొన్నారు.

ప్రజలకు ఇబ్బందులు లేకుండా చూస్తాం

పైప్ లైన్ పనులను పరిశీలించిన స్వాతి శంకర్

విశాలాంధ్ర - శ్రీకాకుళం టౌన్ : నగరంలోని ప్రధాన పైపు లైను పాడైపోవడంతో తాగునీటికి నగర ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడ్డారు. విషయం తెలుసున్న శ్రీకాకుళం ఎమ్మెల్యే గొండు శంకర్ గెడ్డపై నుంచి కొత్త పైపులైన్ ఏర్పాటు చేసి ప్రజలకు తాగునీటి ఇబ్బందులు లేకుండా సమస్యను పరిష్కరించారు. ఈ పైపులైను పనులను శనివారం టీడీపీ తెలుగు మహిళా నియోజకవర్గ అధ్యక్షురాలు గొండు స్వాతి శంకర్ పరిశీలించారు. ప్రజల సమస్యలను పరిష్కరించేందుకు ఎమ్మెల్యే ఎప్పుడూ ముందుంటారని తెలి పారు. నగర ప్రజలకు తాగునీటి ఇబ్బందులను లేకుండా చేసి పూర్తిస్థాయిలో సహకరిస్తామని తెలిపారు. ఈమె వెంట టీఎన్ఎస్ఎఫ్ నియోజవర్గ అధ్యక్షులు రెడ్డి గిరిజ శంకర్, పాత్రుని వలస మాజీ సర్పంచ్ పంచి రెడ్డి అప్పలనాయుడు, టిడిపి నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

విశ్రాంత ఎంపీడీవో మృతి

విశాలాంధ్ర - నందిగాం : గ్రామానికి చెందిన విశ్రాంతి ఎంపీడీవో అట్టాడ ప్రసాదరావు 81 శనివారం మృతి చెందారు. గత కొన్ని రోజులుగా అనారోగ్యంతో బాధపడుతూ ఉండేవారిని కుటుంబ సభ్యులు తెలిపారు.

కోర్టు భవనం మార్పుపై జిల్లా జడ్జి పరిశీలన

విశాలాంధ్ర - పలాస : పలాసలో కోర్టు భవనం మార్పు చేసేందుకు జిల్లా జడ్జి జూనైద్ మహ్మద్ అబ్దుల్లా, పలాస జూనియర్ సివిడ్ జడ్జి యు.మాధురితో కలిసి శనివారం పరిశీలన చేశారు. ప్రస్తుతం పలాసలో ఉన్న కోర్టు భవనం ఆయన పరిశీలన చేసి న్యాయవాదులకు కాని కక్షిదారులకు కాని సౌకర్యకరంగా లేదని, దీనిపై గతంలో కూడా తమకు ఇక్కడ పనిచేసిన న్యాయమూర్తులు, న్యాయవాదులు జిల్లా జడ్జికి తెలిపారు. ప్రస్తుతం ఉన్న కోర్టు భవనంలో కనీస సౌకర్యాలు లేవని నూతన భవనం ఎంపిక చేయాలని జిల్లా జడ్జి సూచనలు మేరకు పలాస న్యాయమూర్తి యు.మాధురి గతంలో పలు భవనాలు పరిశీలన చేశారు. శనివారం జిల్లా జడ్జి పలాస రావడంతో పలాస తాహిసిల్దార్ కార్యాలయంకు అనుకొని ఉన్న ఎస్ ఎఫ్ ఎస్ హాస్టల్ భవనాన్ని జిల్లా జడ్జి పరిశీలన చేసి సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ భవనంలో అన్ని సౌకర్యాలు సమకూర్చుకునే అవకాశం ఉందని, అదే విదంగా పార్కింగ్ స్థలం కూడా ఉందని దీనిపై స్థానిక పలాస న్యాయమూర్తి, న్యాయవాదులు చర్చించుకొని సోమవారం నాటికి తమకు నివేదిక పంపించాలని, మీ నివేదికను ఆధారంగా తాను హైకోర్టుకు పంపడం జరుగుతుందని జిల్లా జడ్జి జూనైద్ మహ్మద్ అబ్దుల్లా, పలాస న్యాయమూర్తి యు.మాధురి, పలాస బార్ అసోసియేషన్ కు చెందిన న్యాయవాదులకు సూచించారు. ఈ పరిశీలనలో పలాస బార్ అసోసియేషన్ చెందిన న్యాయవాదులుతో పాటు, కాశీబుగ్గ సి.ఐ. డి.మోహనరావు తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ విప్ అశోక్‌కు ఘన స్వాగత ర్యాలీ

విశాలాంధ్ర - కవిటి : ప్రభుత్వ విప్‌గా ఎమ్మెల్యే డాక్టర్ బెందాళం అశోక్ బాధ్యతలు చేపట్టి ఆదివారం తొలిసారిగా నియోజకవర్గ వస్తున్న సందర్భంగా భారీ ర్యాలీ చేపట్టనున్నట్లు కూటమి శ్రేణులు తెలియజేశారు. ఈ మేరకు ఆదివారం ఉదయం 9:30 గంటలకు కొర్లం జంక్షన్ లో ప్రభుత్వ విప్ బెందాళం అశోక్ ను ఘన స్వాగతం పలికి బారువ, లక్కవరం, పలాసపురం మీదుగా సోంపేట చేరు కుంటారని తెలిపారు. అక్కడి నుంచి తలతంపర, మాణిక్యపురం, బల్లిపుట్టుగ, కుసుంపురం, వరక, లొల్లపుట్టుక, బొరివంక, బెజ్జిపుట్టుగ, జగతి మీదుగా కవిటి చేరుకుంటారని కూటమి శ్రేణులు తెలియజేశారు. ఈ సందర్భంగా కూటమి నాయకులు, అభిమానులు, కార్యకర్తలు, ఘన స్వాగత ర్యాలీని విజయవంతం చేయాలని కోరారు.

పేదలకు దుప్పట్లు పంపిణీ

విశాలాంధ్ర - పలాస : పలాస కాశీబుగ్గ మున్సిపాలిటీ పరిధి రైల్వే స్టేషన్ వద్ద ఉన్న అభాగ్యులకు, వృద్ధులకు శనివారం దుప్పట్లు పంపిణీ చేసి తన ఉదారతను చాటుకున్నారు డొక్కరి అజయ్. పద్మనాభపురం చెందిన అజయ్, రైల్వే స్టేషన్ కు వెళ్తున్న సమయంలో చలికి వణికిపోతున్న అభాగ్యులను చూసి చలించి పోయారు. వెంటనే ఆయన స్పందించి సుమారు 30 మంది పేదలకు దుప్పట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ప్రతి ఏడాది జన్మదిన సందర్భంగా ఏదో ఒక సామాజిక సేవ కార్యక్రమం చేస్తానని ముందస్తుగా చలికి వణుకు పోతున్న కొందరిని ఆదుకోవాలనే ఉద్దేశంతో దుప్పట్లు పంపిణీ చేశానని చెప్పారు.

ప్రభుత్వ రంగ సంస్థల కమిటీ (పీయుసీ)లో ఎచ్చెర్ల ఎమ్మెల్యే ఎన్ఈఆర్‌కు స్థానం

విశాలాంధ్ర - రణస్థలం : ఏపీలో ప్రజా పద్దుల కమిటీ (పీఏసీ), అంచనాల కమిటీ (పీఈసీ), ప్రభుత్వ రంగ సంస్థల కమిటీ (పీయూసీ)లకు సంబంధించిన ఎన్నికల కౌంటింగ్ ప్రక్రియ పూర్తయ్యింది. కమిటీలకు ఎన్నికైన సభ్యుల వివరాలను ఏపీ స్పీకర్ అయ్యన్నపాత్రుడు ప్రకటించారు. ప్రభుత్వ రంగ సంస్థల కమిట(పీయుసీ)లో సభ్యులుగా ఆనందరావు, నడుకుదిటి ఈశ్వరరావు ఎన్నికైనట్లు స్పీకర్ వెల్లడించారు. ఈ సందర్భంగా ఎచ్చెర్ల ఎమ్మెల్యే ఈశ్వరరావు, ముఖ్య మంత్రి చంద్రబాబు నాయుడుకి అలాగే ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్‌కి తమ కృతజ్ఞతలు తెలియజేశారు.

నూతన ఎస్ఐని కలిసిన మండల సర్పంచుల సంఘ అధ్యక్షులు పూడి లక్ష్మణరావు

విశాలాంధ్ర - కవిటి : కవిటి మండలం పోలీస్ స్టేషన్కు విజయనగరం జిల్లా నుంచి బదిలీపై వచ్చిన ఎస్ఐ రవివర్మను కవిటి మండల సర్పంచుల సంఘం అధ్యక్షులు,కవిటి మేజర్ పంచాయతీ సర్పంచ్ పూడి లక్ష్మణరావు శనివారం మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఎస్సై రవివర్మకు పుష్పగుచ్చం అందజేసి శాలువాతో సత్కరించారు. అనంతరం వీరు మాట్లాడుతూ మండలంలో నాటుసారా నియంత్రణ, శాంతి భద్రతల పరిరక్షణ తో పాటు మితిమీరినవేగం, మైనర్ వాహన చోదకులు, కవిటిలో ట్రాఫిక్ నియంత్రణ ప్రత్యేక దృష్టి సారించాలని కోరారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ సిబ్బంది నూకరాజు పాల్గొన్నారు.

ఘనంగా సత్యసాయి 99వ జయంతి

విశాలాంధ్ర - వజ్రపుకొత్తూరు : మండలంలో బైపల్లి, అక్కుపల్లి గ్రామాల్లో శనివారం భగవాన్ శ్రీ సత్యసాయి బాబా వేడుకలు ఘనంగా నిర్వహించారు. బాబా చిత్రపటాన్ని పూలమాలలు వేసి పూర్ణకుంభం చేతితో పట్టుకొని చిన్నారుచే కోలాటం, నృత్యాలతో గ్రామంలో ఊరేగింపు చేశారు. ఈ సందర్భంగా సత్యసాయి బాబా కమిటీ కన్వీనరు తెప్పల సాయిరాం మాట్లాడుతూ ప్రతీ ఏడాది సత్యసాయి బాబా జన్మదిన వేడుకులు బైపల్లిలో ఘనంగా నిర్వహిస్తున్నామన్నారు. అనంతరం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో పూర్వ కన్వీనరు బైపల్లి రామక్రిష్ణం నాయుడు, తెప్పల పాపారావు, తెప్పల చాణుక్య, బోంపల్లి శివ, ప్రజలు, మహిళలు పాల్గొన్నారు.

ఇసుక అక్రమంగా తరలిస్తున్న ఏడు లారీలు సీజ్

విశాలాంధ్ర - ఆమదాలవలస : నాగావళి వంశధార నదీ ప్రాంతాల నుంచి ఇసుకను అక్రమంగా లారీలలో తరలిస్తున్నట్లు గుర్తించిన పోలీసులు కొత్త రోడ్డు వద్ద వాటిని పట్టుకొని సీజ్ చేశారు. ఆమదాలవలస ప్రాంతం నుంచి ఇతర జిల్లాలకు అక్రమంగా తరలిపోతున్న ఇసుకను ఇటీవల పత్రికలలో ప్రధాన శీర్షికలో వెలు వడుతున్న సందర్భంలో పోలీసులు చర్యలు తీసుకున్నారు. అందులో భాగంగానే ఆముదాలవలసి ఎస్ఐ వెంకటేశ్వర రావు ఆధ్వర్యంలో శనివారం తెల్లవారు జామున ఎటువంటి పత్రాలు లేకుండా ఇసుకతో తరలిపోతున్న ఏడు లారీలను కొత్త రోడ్డు వద్ద పట్టుకొని సీజ్ చేశారు. వాటిని ఆమదా లవలస ప్రభుత్వ కళాశాల ఆవరణలో ఉంచారు. పత్రాలు లేకుండా అక్రమ మార్గాల్లో ఇసుకను తర లించుకు పోతున్నారన్న సమాచారంతో పోలీసు లు పట్టుకొని సంబంధిత మైనింగ్ అధికారులకు తగు చర్యల నిమిత్తం తెలియజేసినట్లు ఎస్సై తెలిపారు.

విద్యార్థుల అపార్ కార్డుల నమోదు కష్టాలపై అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలి

ఏపీ ఎస్సిపిసిఆర్ సభ్యులు సీతారాం

విశాలాంధ్ర - శ్రీకాకుళం టౌన్ : కేంద్ర ప్రభుత్వం ఇటీవల ఒన్ నేషన్ - ఒన్ స్టూడెంట్ నినాదంతో దేశ వ్యాప్తంగా కేజీ నుండి పీజీ వరకు చదువుతున్న విద్యార్థులకు ఆటోమేటెడ్ పర్మినెంట్ అకడమిక్ అకౌంట్ రిజిస్ట్రేషన్(అపార్)పేరిట జారీ చేస్తున్న కార్డుల రిజిస్ట్రేషన్ ప్రక్రియలో వివిధ రాష్ట్ర ప్రభుత్వ శాఖల సమన్వయ లోపం, ఆలస్యం తదితర కారణాలతో రాష్ట్ర వ్యాప్తంగా అన్ని జిల్లాలతో పాటు శ్రీకాకుళం జిల్లాలో విద్యార్థులు, వారి తల్లిదండ్రులు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, వాటి పరిష్కారానికి జిల్లాకు చెందిన వివిధ ప్రభుత్వ శాఖల అధికారులు త్వరితగతిన చర్యలు చేపట్టాలని ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర బాలల హక్కుల పరిరక్షణ కమిషన్(ఏపి ఎస్సిపిసిఆర్) సభ్యులు గొండు సీతారాం సూచించారు. శనివారం విడుదల చేసిన పత్రికా ప్రకటనలో ఆయన మాట్లాడుతూ ఇప్పటికే ఉన్న ఆధార్ కార్డుల్లో విద్యార్థులు, వారి తల్లిదండ్రుల పేర్లు తప్పులు, స్కూల్ రికార్డులలో జన్మదిన తేదీల మార్పులు, చిన్నపాటి అక్షర దోషాలు, గ్రామ, నగర పంచాయితీలు, పురపాలక సంఘాలు, నగర పాలక, మహా నగరపాలక సంస్థల్లో నమోదై ఉన్న జనన ధ్రువీకరణ పత్రాలలో విద్యార్థుల ఇంటి పేర్లు, పూర్తి పేర్లు నమోదు కాకపోవడం, చిన్న, చిన్న అక్షర తప్పులు, తదితర సమస్యలు, సరిచేసేందుకు విద్యార్థుల సంఖ్యకు తగ్గట్టు ఆయా జిల్లాల్లో ఆధార్ కేంద్రాలు అందుబాటులోకి లేక పోవడం వల్ల విద్యార్థులు, తల్లిదండ్రుల తీవ్ర అవస్థలు పడుతున్నట్టు ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర బాలల హక్కుల పరిరక్షణ కమిషన్ కు నిత్యం ఫిర్యాదులు అందుతున్న నేపథ్యంలో శ్రీకాకుళం జిల్లాతో పాటు రాష్ట్రంలోని అన్ని జిల్లాల కలెక్టర్లు, జిల్లాల విద్యాశాఖాధికారులు, ఇంటర్మీడియట్ ఆర్ఐఒలు, మున్సిపల్ కమిషనర్లు, పంచాయతీ, రెవెన్యూ అధికారులకు, ఆధార్ సంభంధిత అధికారులకు తమ కమిషన్ చైర్ పర్సన్ కేసలి అప్పారావు సారధ్యంలో వివిధ ఆదేశాలు జారీ చేసినట్టు తెలిపారు. విద్యార్థులకు వారి తల్లిదండ్రులకు ఇబ్బందులకు ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా వేగవంతమైన చర్యలు చేపట్టాలని సీతారాం సూచించారు.

మహిళలు రక్షణ చట్టాలపై అవగాహన కలిగి ఉండాలి

పలాస సివిల్ జడ్జి కోర్ట్ న్యాయమూర్తి మాధురి

విశాలాంధ్ర - వజ్రపుకొత్తూరు : మహిళలు రక్షణ చట్టాలపై పూర్తిస్థాయిలో అవగాహన పెంచుకోవాలని పలాస సివిల్ జడ్జి కోర్ట్ న్యాయమూర్తి మాధురి అన్నారు. వజ్రపుకొత్తూరు మండలపరిషత్ సమావేశ మందిరంలో శనివారం మహిళా న్యాయవిజ్ఞాన సదస్సును నిర్వహించారు. ఈ సందర్భంగా జడ్జి మాధురి మాట్లాడుతూ చట్టాలు, హక్కులు పై వివరించారు. సమాజంలో మహిళకు ఎదురవుతున్న అనేక సమస్యలపై రక్షణ ఏవిధంగా పొందాలో వివరించారు. వరకట్న వేధింపులు, ఒంటరి మహిళలకు జరుగుతున్న వేధింపులపై ఏవిధంగా కోర్టును ఆశ్రయించాలో తెలిపారు. ఈ సందర్భంగా సదస్సుకు హాజరైన మహిళల నుండి సమాజంలో ఎదుర్కొంటున్న సమస్యలను తెలుసుకొని వాటి పరిష్కారానికి సూచనలు అందించారు. సదస్సులో పాల్గొన్న కాశీబుగ్గ డిఎస్పి వెంకట అప్పారావు మాట్లాడుతూ ప్రస్తుతం మహిళలకు అనేక రక్షణ చట్టాలు వచ్చాయన్నారు. ఎవరికైనా సమస్యలు ఎదురైతే నేరుగా పోలీస్ స్టేషన్కు వచ్చి ఫిర్యాదు చేయాలన్నారు. జిల్లాలో మహిళలకు సంబందించి మహిళా పోలీస్ స్టేషన్ ఉందని చెప్పారు. అనంతరం మహిళా రక్షణ చట్టాలపై విడియోలు, ఆడియోలతో కూడిన సందేశాన్ని వినిపించారు. సదస్సులో తాహిల్దార్ సీతారామ్మూర్తి, ఎంపిడిఓ రమేష్నాయుడు, ప్రముఖ న్యాయవాదులు హరిప్రియ, సౌజన్న, సిఐ తిరుపతిరావు. ఎస్ఐ నిహార్ పాల్గొన్నారు.

సాంఘిక శాస్త్ర క్విజ్‌లో కడుం విద్యార్థుల ప్రతిభ

విశాలాంధ్ర - కొత్తూరు : నవంబర్ 26 భారత రాజ్యాంగ దినోత్సవం, సాంఘిక శాస్త్ర దినోత్సవం ˇందర్భాన్ని పురస్కరించుకుని. విద్యా ర్థులకు. మండలస్థాయిలో నిర్వహించిన క్విజ్ పోటీల్లో తమ పాఠశాల విద్యార్థులు తృతీయ స్థానాన్ని సాధించారని కడుము జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు గొర్లె తిరుమలరావు తెలిపారు. మండల కేంద్రంలో గల ప్రభుత్వ ఉన్నత పాఠశాల ఆవరణలో ఆంధ్రప్రదేశ్ సాంఘికశాస్త్ర టీచర్స్ ఫోరం ఆధ్వర్యంలో, సాంఘిక శాస్త్రం విషయ అంశాలపై నిర్వహించిన క్విజ్ పోటీల్లో పాల్గొన్న విద్యార్థులు వలురోతు లక్ష్మి, బూరాడ రోజా, బూరాడ జోహన, గేదెల వినయ్ కుమార్ ల బృందం తృతీయ స్థానాన్ని సాధించి, బహుమతితో పాటు నగదు పారితోషికాన్ని స్వీకరించారని ఆయన తెలిపారు. సాంఘిక శాస్త్రోపాధ్యాయులు బండారు గాయత్రి, గుంటు చంద్రంలు విద్యార్థులకు తర్ఫీదునిచ్చిరి. విద్యార్థులను ప్రధానోపాధ్యాయులు గొర్లె తిరుమలరావు, ఉపాధ్యాయులు తూతిక సురేష్, దార జ్యోతి, పెయ్యల రాజశేఖరం, బండారు గాయత్రి, వల్లూరు లక్ష్మునాయుడు, శివకల శ్రీవాణి, బత్తుల వినీల, పడాల సునీల్, జన్ని చిన్నయ్య, ముదిల శంకరరావు, కింజరాపు నిర్మలాదేవి, బోనెల కిరణ్ కుమార్, గేదెల వెంకట భాస్కరరావు, గుంటు చంద్రం, యందవ నరేంద్రకుమార్, రవికుమార్ మహాపాత్రో, సస్మితా పాఢి, సింగంశెట్టి మురళీకృష్ణలు ప్రశంసించారు.

తాగునీరు సరఫరా బంద్

విశాలాంధ్ర - మందస : మందస మేజర్ పంచాయతీలో ఇంటింటా తాగునీరు కుళాయిలు ఉన్నాయి. కాని కుళాయిలు ద్వారా తాగునీరు 4 రోజులుగా సరఫరా చేయడం లేదు. ఈ కుళాయిలు ద్వారా శుద్దజలం ప్రతీరోజు ప్రజలకు సరఫరా చేసేవారు. కాని నీటి సరఫరా నిలిపివేసి ప్రజలకు ఇబ్బందులు పాల్జేస్తున్నారని ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. శుద్దజలం పైపులైన్లు కూడా వీధుల్లో పాడయ్యాయి. పైపులైన్లు మరమ్మతులు లేక నీరు లీకులై రోడ్డు మీదుగా ప్రవహిస్తుంది. పంచాయతీ వారు తాగునీరు ఎందుకు సరఫరా బంద్ చేశారో అంతుబట్టడం లేదు. తాగునీరు సరఫరాకు చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

స్థాపితం : 1952
విశాలాంధ్ర
తెలుగు జాతీయ దినపత్రిక
విలేకరులు కావలెను
విశాలాంధ్ర దినపత్రికకు శ్రీకాకుళం జిల్లాలో ఈ క్రింది తెలుపబడిన మండలాలకు విలేకరులు కావలెను. విశాలాంధ్రలో జర్నలిస్టుగా పనిచేయాలన్న ఆసక్తి గల వారికి అవకాశం కల్పించబడును.
కావాల్సిన ప్రాంతాలు :
సంప్రదించవలసిన నెం :
సనపల రమేష్, జిల్లా బ్యూరో చీఫ్
7569642555

ఎత్తిపోతల పథకాలను పూర్తి చేయాలి : ఎమ్మెల్యే గొండు శంకర్

విశాలాంధ్ర - శ్రీకాకుళం టౌన్ : నియోజకవర్గానికి సాగునీటి కొరత అధికంగా ఉందని త్వరితగతిన ఎత్తిపోతల పథకాలను పూర్తి చేసి రైతులకు సాగునీరందించాలని ఎమ్మెల్యే గొండు శంకర్ కోరారు. శ్రీకాకుళం నియోజకవర్గ సమస్యలను ఆయన అసెంబ్లీ ప్రస్తావించి సంబంధిత మంత్రుల దృష్టికి తీసుకెళ్లారు. వీటిపై శనివారం తన కార్యాలయం నుంచి ఒక ప్రకటన విడుదల చేశారు. శ్రీకాకుళం నియోజకవర్గం టైలెండ్ నియోజకవర్గం సముద్ర తీరానికి దగ్గర ఉందని తెలిపారు. సాగునీటి సమస్య జిల్లాలో చాలా ఎక్కువగా ఉందని చెప్పారు. 2014-19 మధ్య కాలంలో కళింగపట్నం, వమ్మరవల్లి, తోనంగి, గార ప్రాంతాల్లో లిఫ్ట్ ఇరిగేషన్ ఇచ్చి 85 శాతం పనులు పూర్తి చేశామన్నారు. చెక్కబాక్సుల్లో మోటార్స్ తెచ్చి ట్రాన్స్ ఫార్మర్లు కూడా ఏర్పాటు చేసినట్టు వివరించారు. ఇవి చివరి ఐదేళ్ల తుప్పు పట్టి పోయాయని తెలిపారు. త్వరితగతిన ఈ పనులు పూర్త చేస్తే 2,500 ఎకరాలకు సాగు నీరందించేందుకు అవకాశం కలుగుతుందని వివరించారు. అదే విధంగా అంబళ్లవలస ఎత్తిపోతల పథకం కోసం వేసిన శిలాఫలకం అలాగే ఉందని పనులు పూర్తి అవ్వలేదని తెలిపారు. వత్సవలస ఎత్తిపోతల పథకం కూడా కావాలని కోరారు. 37 టైలెండ్‌లో ఆర్ ఎంసీ రైట్ మెయిన్ కెనాల్ నీరు 2007 నుంచి పనులు ప్రారంభించలేదని వీటి పనులు పూర్తి చేస్తే 3,500 ఎకరాలకు సాగునీరందించి రైతుల ఇబ్బందులు తీరుతాయని పేర్కొన్నారు. రైట్ మెయిన్ కెనాల్ పనులు త్వరితగతిన పూర్తి చేయాలన్నారు. శ్రీకాకుళం జల్లాకు వంశధార, నాగావళి నదులు ప్రధానమైనవని వంశధాన నది గార మండలం కళింగపట్నం వద్ద, నాగావళి నది శ్రీకాకుళం రూరల్ మండలం పెదగణగళ్లవానిపేట వద్ద సముద్ర తీరంలో కలుస్తుందన్నారు. గతంలో కళింగపట్నం బీచ్‌ను సుందరంగా తీర్చిదిద్ది బీచ్ ఫెస్టివల్ కూడా నిర్వహించినట్టు వివరించారు. ఇటీవల వచ్చిన తుఫాన్లు కారణంగా ఈ బీచ్‌లు కోతకు గురైందన్నారు. దీంతో సమీప మత్స్యకార గ్రామాల ప్రజలు తీవ్ర ఆందోళన చెందుతున్నారని తెలిపారు. తీరం కోతకు గురైతే మత్స్యకారులు జీవనోపాధి కోల్పోయి ప్రాణ, ఆస్తి నష్టం కలుగుతుందని చెప్పారు. ఇటీవల శ్రీకాకుళం సమీపంలో ఉన్న వీలీన గ్రామ పంచాయతీల ఉపాధి హామీ పనుల నిధులు మంజూరు చేయాలని కోరారు. పీఆర్ ఈఈ డివిజన్ పంచాయతీరాజ్ శాఖ పరిధిలోనిదని దానిని గత ప్రభుత్వం అన్నమయ్య జిల్లా రాయచోటికి తరలించిందని చెప్పారు. వాటిని కూడా అందించాలని కోరారు. పెద్ద ఎత్తున ఎన్ఆర్ ఈజీఎస్ పనులు అందించి ఆదుకోవాలని సంబంధిత మంత్రిని శ్రీకాకుళం ఎమ్మెల్యే గొండు శంకర్ అసెంబ్లీలో కోరారు.

గ్రామ పంచాయతీ కార్యాలయం, హిరమండలం

టెండర్ ప్రకటన

రేఖా నెంబర్ 20/2024 తేది. 23.11.2024.

శ్రీకాకుళం జిల్లా హిరమండలం మండలం, హిరమండలం గ్రామ పంచాయతీనకు ఈ దిగువ సుదహరించిన షెడ్యూలు-1 నందు తెలిపిన సామాగ్రిని 2024-2025 సం.నందు సప్లై చేయుటకు గాను తే:30-11-2024 ది ఉదయం గం. 11-00 నుండి మధ్యాహ్నం గం.01-00 వరకు ఈ గ్రామ పంచాయతీ కార్యాలయం వద్ద యీ దిగువ సంతకం దారునిచే గాని లేదా వారి అనుమతి పొందిన ఇతర ఉద్యోగిచే గాని సీలు వేసిన టెండర్లు స్వీకరించబడును. టెండరుదారులు టెండర్ ధరావత్తు చెల్లించి, టెండర్ షరతులకు లోబడి మాత్రమే టెండర్లలో పాల్గొనవలెను. స్వీకరించబడిన టెండర్లను అదేరోజు మధ్యాహ్నం గం. 02-00 లకు హాజరైన టెండరుదారుల సమక్షంలో తెరవబడును.

షెడ్యూలు-1

వ.నెం.	సప్లై చేయవలసిన సామాగ్రి వివరములు	సప్లై చేయవలసిన కాలము	చెల్లించవలసిన ధరావత్తు
1)	పి.హెచ్ ఆర్టికల్స్ (బ్లీచింగ్ పొడి సున్నం, మొదలగునవి)	2024-2025 సం.నకు	రూ. 500/-
2)	బోర్‌వెల్ సామాగ్రి (SSR రేట్లకు లోబడి)	2024-2025 సం.నకు	రూ. 500/-
3)	కాంట్రాక్ట్ సిబ్బందికి ఖాకీ యూనిఫార్మ్ (ఏకరూప దుస్తులు), పాద రక్షలు, కొబ్బరినూనె, సబ్బులు	2024-2025 సం.నకు	రూ. 500/-
4)	PWS స్కీముల నిర్వహణ నిమిత్తం అవసరమైన పైపు లైను రిపేరు సామాగ్రి	2024-2025 సం.నకు	రూ. 500/-
5)	ఈ కార్యాలయ నిర్వహణ నిమిత్తం అవసరమైన స్టేషనరీ సామాగ్రి	2024-2025 సం.నకు	రూ. 500/-
6)	వీధి లైట్ల స్పేర్ పార్ట్స్ సామాగ్రి (SSR రేట్లకు లోబడి)	2024-2025 సం.నకు	రూ. 500/-
7)	ఈ కార్యాలయ కంప్యూటర్ నిర్వహణ నిమిత్తం అవసరమైన సామాగ్రి	2024-2025 సం.నకు	రూ. 500/-

టెండర్లను ఎట్టి కారణము చూపి గాని, చూపకుండా గాని, వాయిదా వేయుటకు గాని, తిరస్కరించుటకు గాని పూర్తి అధికారం యీ గ్రామ పంచాయతీనకు మరియు అందులకు సంబంధించిన అధికారులదై యుండును. పూర్తి షరతులు మరియు ఇతర వివరములు కార్యాలయ పనివేళల యందు అడిగి తెలుసుకోవలెను.

సం/- టి. హరిక్రిష్ణ, కార్యనిర్వహణాధికారి
(పంచాయతీ కార్యదర్శి)
గ్రామ పంచాయతీ, హిరమండలం

ఉద్దానంలో కార్గో ఎయిర్ పోర్ట్‌కు ప్రజలు వ్యతిరేకం

డా.వై.యస్.ఆర్ ఉద్యానవన యూనివర్సిటీ బోర్డ్ సభ్యులు బత్తిని లక్ష్మణ్

విశాలాంధ్ర - మందస : ఉద్దానం రైతులకు ప్రధాన జీవనాధారమైన కొబ్బరి జీడీ పంటలకు ఆరేళ్ళ క్రితం వచ్చిన తితిలి తుఫాన్ తో సర్వనాశనం అయిపోయి బ్రతకడం ఎలా అంటూ జీవిస్తున్న తరుణంలో మందస, వజ్రపు కొత్తూరు ప్రాంతాలలో 1394 ఎకరాల్లో కార్గో ఎయిర్ పోర్ట్ ఏర్పాటుకు సన్నాహాలు చేయడాన్ని ఆయా ప్రాంతాల రైతులు వ్యతిరేకిస్తున్నారని డా.వై.ఎస్.ఆర్. ఉద్యానవన యూనివర్సిటీ బోర్డ్ సభ్యులు బత్తిని లక్ష్మణ్ అన్నారు. శనివారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ జిల్లా ఉన్నతాధికారులు ద్వారా పిడుగులాంటి వార్త విని మండలం భేతాళపురం, రాంపురం, చీపురుపల్లి పంచాయతిలలో గల ఐదు రెవిన్యూ గ్రామాల ప్రజలు తీవ్ర ఆందోళనకు గురైతున్నారని ఆయన పేర్కొన్నారు. ఈ ఎయిర్ పోర్ట్ ఉద్దానం ప్రజల అభివృద్ధి కోసం కాదని, తీర ప్రాంత భూముల్లో ఉన్న ఖనిజ సంపద తరలించి పోవటానికి మాత్రమేనని అనుమానాలు వ్యక్తం అవుతున్నాయన్నారు. నిజంగా ఈ ప్రాంతం అభివృద్ధి కావాలంటే కొబ్బరి జీడీ పరిశ్రమలు ఏర్పాటు చెయ్యాలని, సాగునీరు, తాగునీరు, పండిన పంటలకు కనీస మద్దతు ధర సమకూర్చితే నిజమైన అభివృద్ధికి పునాదులు వేసిన వారవుతారని అన్నారు. కార్గో ఎయిర్ పోర్ట్ వద్దు..మా భూములే మాకు ముద్దు.. అని తమ ప్రాంత ప్రజలు తరుపున డా.వై.యస్.ఆర్. ఉద్యానవన యూనివర్సిటీ బోర్డ్ సభ్యునిగా బాధ్యతగా ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నానని అన్నారు. ఇప్పటికీ ఈ ప్రాంతానికి దగ్గరలో గల భోగాపురం వద్ద అంతర్జాతీయ ఎయిర్ పోర్ట్ నిర్మిస్తున్నారని గుర్తు చేశారు. కనుక ఈ విమానాశ్రయంకు 1394 ఏకరాల భూమి అవసరమా?అని ప్రశ్నించారు. అభివృద్ధి పేరుతో కార్పొరేట్లకు ఈ ప్రాంత భూములను కట్ట బెట్టడమే తప్పా రైతులకు ఒరిగేది ఏమి లేదన్నారు. కనీసం ఈ మూడు పంచాయతీల్లో ఉన్న ఐదు రెవిన్యూ గ్రామ ప్రజలకు, రైతులకు సంప్రదించకుండా నేరుగా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వ అధికారులు వచ్చి తమ భూముల్లో కొలతలు వేస్తూ జెండాలు పాతుతుంటే దీన్ని తాము ఏమనుకోవాలని అన్నారు. దయచేసి తమ తాతలు తండ్రులు సంపాదించిన స్థిరాస్తుల కోసం శ్రీకాకుళం ఎంపీ రామ్మోహన్ నాయుడు, పలాస ఎమ్మెల్యే శిరీషలు ఆలోచన చేసి మంచి నిర్ణయం తీసికోవాలని లక్ష్మణ్ కోరారు. లేని ఎడల రాజకీయ పార్టీలకు అతీతంగా మూడు పంచాయతీ ప్రజలు ఏకమై ప్రజా సంఘాలతో కలసి ప్రజా పోరాటం చెయ్యక తప్పదని ప్రభుత్వానికి హెచ్చరించారు.

చల్లవానిపేటలో ఘనంగా సత్య సాయిబాబా జన్మదిన వేడుకలు

విశాలాంధ్ర - జలుమూరు : మండలం చల్లవానిపేట శ్రీ సత్యసాయి బాబా భజన మండలి ఆధ్వర్యంలో శనివారం భ్రమ రాంబిక మల్లికార్జున ఆలయ ప్రాంగ`ణంలో ఘనంగా 99వ జన్మదిన వేడుకలు నిర్వహించారు. ఉదయాన్నే పలు సేవా కార్యక్రమాలు, మహానగర సంకీర్తన, స్థానిక వ్యాపారి పోగోటి నీలాంబరం దంపతులు దీనజనులకు దుప్పట్లు అందజేశారు, అనంతరం స్వామివారి ఆశయాలు లక్ష్యాలను సర్వేజనా సుఖినోభవంతు అన్న విధంగా మెలగాలని స్వామి ఆశ్రమ భజన మండలి కన్వీనర్ ఆనం యోగేశ్వరరావు అన్నారు. ఆ మధ్యాహ్నం వేలాది మంది భక్తులకు అన్నసంతర్పణ కార్యక్రమాన్ని నిర్వహించారు. కన్వీనర్ యోగేశ్వరరావు సభ్యుల సూచనలు సలహాలతో ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు సూరా రామచంద్రరావు స్కిల్ డెవలప్మెంట్ చైర్మన్ బోయిన నరసింహారావు, జిల్లా ఆధ్యాత్మిక సమన్వయకర్త ఎస్ అనాధ గుప్త, జిల్లా మహిళా సేవ దళ్ అధ్యక్షురాలు అమ్మయమ్మ, సత్యసాయి సేవా సంఘ సభ్యులు పలువురు పాల్గొన్నారు.

ఘనంగా సత్య సాయి బాబా 99వ జన్మదిన వేడుకలు

విశాలాంధ్ర - హిరమండలం : మండలంలో శనివారం ఘనంగా సత్య సాయిబాబా జన్మ దినోత్సవ వేడుకలను సత్య సాయి బాబా భక్తులు ఊరు వాడ ఘనంగా నిర్వహించారు. భజన కార్యక్రమాలు, భక్తులు కు అన్నదాన కార్యక్రమాలు, కేక్ కటింగ్ నిర్వహించి భక్తులు కు పంచి పెట్టారు. సత్య సాయి పతం ను మేళతాళాలు భజన కార్యక్రమాలతో ఊరేగించారు,, హిరమండలం లోని ప్రేమ సాయి వృద్దా శ్రమం లో వృద్ధాశ్రమ వాసుల తో ఘనంగా సాయి జన్మ దిన వేడుకలు ను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గౌరవ అధ్యక్షులు అంద వరం వెంకట్ సురేష్, మాజీ సర్పంచ్ లు అందవరం అబ్బాయి, అందవరం సూర్య కుమారి, లంక రామారావు, బెహరా సురేష్(చంటి మాస్టర్)సాయి రాజు వైద్యా ధి కారి సి హెచ్ సాయి గీత తదితరులు పాల్గొన్నారు 100 మంది కి అన్నదానకార్యక్రమం నిర్వహించారు, అలాగే శుభ లయ లోని సత్య సాయి బాబా మంది రం అవార్న్ ము నందు 2000 మంది కి బడే కర్రేన్న సాయి రామ్ అన్న దాన కార్యక్రమం నిర్వహించి, భజన కార్యక్రమం నిర్వహించి, స్వామి వారి ని మేళా తాళాలు తో ఊరేగించి కేక్ కటింగ్ చేసి కేక్ ను భక్తులు కు పంచి పెట్టారు. అలాగే హిర్ మండలం దేవర శెట్టి వీధి లోని బాబా మొట్ట మొదటి మందిరం వద్ద కూడా బాబా భక్తులు ఈ కార్యక్రమాలు అన్ని యదా విధి గా నిర్వహించారు.

శాంతియుత బహిరంగ చర్చకు సిద్ధం కండి

- ఆదివాసీ సంక్షేమ పరిషత్ రాష్ట్ర ఉపాధ్యక్షులు అనుచిత వ్యాఖ్యలు సరికాదు

- వ్యాఖ్యలను ఖండించిన శ్రీకాకుళం జిల్లా బెంతోరియా సంఘం నాయకులు

విశాలాంధ్ర - కవిటి : ఇటీవల కాలంలో శ్రీకాకుళం ఎమ్మెల్సీ నర్తు రామారావు బెంతు ఒరియా సామాజిక వర్గం సమస్య అంశం మీద ఆంధ్రప్రదేశ్ శాసన మండలి స్పెషల్ మెన్షన్ హోవర్ లో మాట్లాడిన తర్వాత ఆదివాసీ సంక్షేమ పరిషత్ రాష్ట్ర ఉపాధ్యక్షులు వాబ యోగేశ్వరరావు అనుచిత వ్యాఖ్యలు చేసారు. ఆ వ్యాఖ్యల్ని శ్రీకాకుళం జిల్లా బెంతో ఒరియా సంఘం మరియు బెంతో ఒరియా యూత్ వెల్ఫేర్ అసోసియేషన్ వారు పూర్తిగా ఖండించారు. బెంతో ఒరియా సామాజిక వర్గం ప్రజలు కవిటి, కంచిలి, ఇచ్చాపురం మండలాల్లో నివసిస్తున్నారని పూర్తి స్థాయిలో నివేదికలు తమ వద్ద ఉన్నాయని ఎమ్మెల్సీ నర్తు రామారావు శాసనమండలిలో మాట్లాడిన మాటలు పూర్తిగా రెవిన్యూ డివిజనల్ అధికారి వారు ఇచ్చిన నివేదికని మాత్రమే అని బెంతో ఒరియా నాయకులు తెలిపారు.మీకు నిజంగా చిత్త శుద్ధి ఉంటే ప్రభుత్వం మీద చట్టం మీద ప్రభుత్వ వ్యవస్థల మీద నమ్మకం ఉంటే శ్రీకాకుళం జిల్లా అధికారుల సమక్షంలో శాంతియుత బహిరంగ చర్చకు మీరు సిద్ధమా... మేము సిద్ధం అని సవాల్ విసురుతూ బెంతో ఒరియాల మీద రుజువులేని అసత్య ఆరోపణలు చేస్తే వాబాయోగి మీద చట్టపరమైన చర్యలు తీసుకుంటామని, మీరు బెంతో ఒరియా సామాజిక వర్గం మీద మరియు ఎమ్మెల్సీ నర్తు రామారావు మీద చేసిన వ్యాఖల్ని వెనక్కు తీసుకుని క్షమాపణ చెప్పాలని వాబా యోగేశ్వర్ రావు వ్యాఖల్ని పూర్తిగా ఖండిస్తున్నామని అన్నారు.ఈ కార్యక్రమంలో బెంతో ఒరియా అసోసియేషన్ అధ్యక్షులు సుమన్ బిసాయి, రజనీ కుమార్ దొళాయి, దుదిష్టి మజ్జి, హరికృష్ణ బిసాయి, మోహన్ సాహు,గణపతి సాహు, డీ కే వాసు దొళాయి, ప్రభాకర్ బిసాయి తదితరులు పాల్గొన్నారు.

మహారాష్ట్రలో ఎన్డీఏ కూటమి విజయదుందిబి

విశాలాంధ్ర - కొత్తూరు : భారతీయ జనతా పార్టీ అగ్రనాయకత్వం భారతదేశ ప్రధాన మంత్రి . నరేంద్ర దామోదర్ దాస్ మోడీ మహారాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి దేవేంద్ర పడ్నవిస్ నాయకత్వంలో మహారాష్ట్రలో ఎన్డీఏ కూటమి ఘన విజయం సాధించిన సందర్భంగా పాతపట్నం నియోజకవర్గం భారతీయ జనతా పార్టీ సీనియర్ నాయకులు సిరిపురం తేజేశ్వరరావు. ఒక ప్రకటనలో శుభాకాంక్షలు తెలిపారు. బీజేపీ. ప్రభుత్వం అవలంబిస్తున్న పథకాలు, కేంద్ర ప్రభుత్వం జనరంజక పాలన కు ప్రజలు ఆకర్షితులై మహారాష్ట్రలో సంకీర్ణ ప్రభుత్వాన్ని ఏర్పాటు చేశారు అని అన్నారు. ప్రపంచ దేశాల ముందు విశ్వ గురువుగా నిలిచిన భారత్ ముందు ముందు అనేక ఘన విజయాలు సాధించాలని ఆకాంక్షించారు. ఆంధ్రప్రదేశ్ నుంచి ఎన్డీఏ కూటమి ఉప ముఖ్యమంత్రి. పవన్ కళ్యాణ్ మహారాష్ట్రలో ఎన్నికల ప్రచారంలో పది నియోజకవర్గాలలో ప్రచారం చేసి పదిమంది ఎమ్మెల్యేలను గెలుపునకు దోహద పడ్డారు ఆయనకు హృదయపూర్వక శుభాకాంక్షలును బీజేపీ నేత సిరిపురం తేజేశ్వరరావు తెలియజేశారు.

సారవకోట కూరాకుల వీధిలో తాగునీటి కష్టాలు

విశాలాంధ్ర - జలుమూరు : మండల కేంద్రం సారవకోట కూరాకుల వీధిలో తాగునీటి కోసం ప్రజలు పడుతున్న బాధలు అన్నీ ఇన్ని సంవత్సరాలుగా గ్రామంలో బజార్ నుండి ప్రధాన రహదారి వరకు ఉన్న ప్రజలకు తాగునీరు సదుపాయం లేదని ప్రజలు వాపోతున్నారు. ఎంతో చరిత్ర గల సమితి మండల కేంద్రం అయినప్పటికీ గుక్కెడు తాగునీటి కోసం పడుతున్న బాధలు వర్ణాతీతం నిరంతరం కూరగాయల కోసం సాగుకు వెళ్లే వీరు బోరు నీరుతో అనేక బాధలు పడుతున్నారు అనేకసార్లు పాలకులు అధికారులు పరిశీలించి తాగునీరు అందిస్తామని మాట ఇచ్చిన నేటికీ ఆ సమస్య పరిష్కారం కాకపోవడం పలువురు మహిళలు ఆందోళన వ్యక్తపరుస్తున్నారు. ఇప్పటికైనా స్థానిక శాసనసభ్యులు మండల స్థాయి నేతలు జిల్లా అధికారులు పరిశీలించి తక్షణమే తాగునీరు అందించాలని అక్కడ వారు కోరారు.

శ్రామిక శంఖారావం జయప్రదానికై ప్రచారం

విశాలాంధ్ర - పలాస : ఈ నెల 26 వ తేదిన జరగ బోయే శ్రామిక శంఖారావం జయప్రదం చేయాలని సీఐటీయూ, ఏపి రైతుసంఘం ,రైతుకూలీ సంఘం నాయకులు ఎన్ గణపతి, చాపర వేణుగోపాల్, యం.తాతరావులు కోరారు. ఈ మేరకు పలాస-కాశీబుగ్గలో ప్రచారం నిర్వహించారు. అన్ని కార్మిక సంఘాలను కలిసి ర్యాలీ ధర్నా లో భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. కార్మిక వర్గ ఐక్యత చాటి చెబుతూ, కేంద్ర ప్రభుత్వం దిగొచ్చేలా ఈ ధర్నా విజయవంతం చేయాలని కోరారు. కార్పొరేట్ విధానాలు అమలు చేస్తున్న ప్రభుత్వాలకు ఈ పోరాటం ద్వారా బుద్ధి చెప్పాలని కోరారు. ఈ కార్యక్రమంలో యస్ కుమార్, వి క్రిష్ణారావు, తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ విప్‌కు శుభాకాంక్షలు తెలియజేసిన ఎస్ఎస్ఏపీఈటీలు

విశాలాంధ్ర - కవిటి : ఎమ్మెల్యే డాక్టర్ బెందాళం అశోక్ రాష్ట్ర ప్రభుత్వ విప్‌గా బాధ్యతలు చేపట్టిన సందర్భంగా విజయవాడలో అశోక్ క్యాంప్ కార్యాలయంలో ఎస్ ఎస్ ఏ పి ఈ ట్టిలు మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా రాష్ట్ర సర్వ శిక్ష అభియాన్ సంఘం సభ్యులు శివ, రమేష్, నీలయ్య లు విప్ అశోక్ ను కలిసి పుష్పగుచ్ఛం అందజేసి శాలువాతో ఘనంగా సత్కరించారు. భవిష్యత్తులో మరిన్ని పదవులు చేపట్టాలని ఆకాంక్షించారు.

ఘనంగా సత్య సాయి జయంతి

విశాలాంధ్ర - నందిగాం : మండలం లోని పలు గ్రామాల్లో భగవాన్ సత్యసాయి 99వ జయంతి వేడుకలను శనివారం ఘనంగా జరుపుకున్నారు. నందిగాం పెద్ద తామరపల్లి, బడగాం తదితర గ్రామాలలోని భక్తులు ఉదయం నగర్ సంకీర్తన చేసి సాయంత్రం కేక్ కట్ చేశారు. పెద్ద తామరపల్లిలో సైలాడ లావణ్య ఆనందరావు ఆధ్వర్యంలో మధ్యాహ్నం పెద్ద సంఖ్యలో అన్నదానం కార్యక్రమం నిర్వహించారు.

సభ్యులు తెలిపిన సమస్యలు పునరావృతం కాకూడదు

జిల్లా పరిషత్ అధ్యక్షులు పిరియా విజయ సాయిరాజ్

విశాలాంధ్ర - శ్రీకాకుళం : సభ్యులు తెలిపిన సమస్యలు పునరావృతం కాకూడదని జిల్లా పరిషత్ చైర్మన్ పిరియా విజయ సాయిరాజ్ తెలిపారు. జిల్లా పరిషత్ సమావేశ మందిరంలో ఏర్పాటు చేసిన జిల్లా పరిషత్ సర్వ సభ్య సమావేశంలో జిల్లా కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్, జిల్లా జాయింట్ కలెక్టర్ ఫర్మాన్ అహ్మద్ ఖాన్, ఐటిడిఎ పిఓ యశ్వంత్ కుమార్ లతో కలిసి శనివారం ఆమె సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ సభ్యులు పరిధిలో ఉన్న ప్రజలకు ఉపయోగపడే సమస్యలు పై చర్చించాలని కోరారు. భూగర్భ గనుల శాఖ డిడి మోహనరావు జిల్లా నుండి సుమారు 1350 కోట్ల రూపాయలు ప్రభుత్వానికి రెవిన్యూ అందిస్తున్నట్లు వివరించారు. 9.13 లక్షల టన్నులు ఇసుక అందుబాటులో ఉందన్నారు. ఇంత వరకు ఎన్ని కేసులు పెట్టారని వైస్ చైర్మన్ సిరిపురం జగన్మోహన్ రావు అడుగగా 106 కేసులు పెట్టినట్లు మైన్స్ డిడి పేర్కొన్నారు. రీచ్ లలో సిసి కెమేరాలు లేవని సభ్యులు అడుగగా సోలార్ తో ఏర్పాటు చేయడం వలన అవి సరిగా పనిచేయడం లేదని డిడి చెప్పారు. సిసి కెమేరాలు ఏ ఏ రీచ్ లలో లేవో ఆ వివరాలు కలెక్టర్ కు తెలియజేయాలని చైర్మన్ సూచించారు. పోలాకి జడ్పీటీసీ ధర్మాన కృష్ణ చైతన్య మాట్లాడుతూ డోల, పల్లెపేట గ్రామాల నుండి ఇసుక గ్రామాల నుండి తరలించి లారీలో తరలిస్తున్నారని, ఒరిస్సా బిల్లులుతో ఇసుక తరలిస్తున్నారని, దీనిపై దృష్టి సారించి అక్రమ ఇసుక రవాణాను అరికట్టాలని కోరారు. ఈ విషయాన్ని పరిశీస్తామని డిడి తెలిపారు. సభ్యులు తెలిపిన వివరాల ను నోట్ చేసుకొని సమస్యలు పునరావృతం కాకుండా చూడాలని చైర్మన్ డిడికి చెప్పారు. వైద్య ఆరోగ్య శాఖలి డిఎంహెచ్ఓ డాక్టర్ బి. మీనాక్షి మాట్లాడుతూ ఆరోగ్య శాఖ ద్వారా చేపడుతున్న కార్యక్రమాలు, పథకాలను వివరించగా వైస్ చైర్మన్ జగన్మోహనరావు మాట్లాడుతూ గ్రామాల్లో ఆర్ఎంపి వైద్యులపైనే ఆధారపడుతున్నారని, శాఖా పరమైన సిబ్బంది అన్ని సమయాల్లో అందుబాటులో ఉండాలని చెప్పగా గ్రామ స్థాయి నుండే వైద్య సిబ్బంది స్థానికంగా ఉంటున్నారని, వారి సర్వీసులను సద్వినియోగం చేసుకోవాలని డిఎంహెచ్ఓ తెలిపారు. వైద్య శాఖపై ప్రజల్లో నమ్మకం కలగాలని సభ్యులు చెప్పగా, సర్వీసు పెంచి నమ్మకం పెంచే విధంగా చర్యలు చేపడతామని డిఎంహెచ్ఓ వివరించారు. ఉద్దానంలో కిడ్నీ పేషెంట్లకు సంబంధించి మృతులు రేటు పెరుగుతుందని, డయాలసిస్ యూనిట్లు పెంచాలని చైర్మన్ చెప్పారు. డిసిహెచ్ఓ మాట్లాడుతూ డయాలసిస్ యూనిట్లు ఉన్నాయని, సరిపోయే పడకలు కూడా ఏర్పాటు చేసినట్లు వివరించారు. మెడిసిన్ కూడా అక్కడే ఇస్తున్నారన్నారు. మెడిసిన్ పై ప్రజల్లో అవగాహన కల్పించేందుకు చర్యలు తీసుకోవాలని సభ్యులు సీతారాం చెప్పారు. చర్యలు తీసుకుంటామని రిమ్స్ సూపరింటెండెంట్ షకీలా మందులపై చేపడుతున్న చర్యల పై వివరించారు. రాజాం జడ్పీటీసీ సభ్యులు నర్సింహులు మాట్లాడుతూ గ్రామాల్లో ఉన్న ఆరోగ్య సిబ్బంది పై తెలియజేస్తూ సిబ్బంది సర్వీసు అందించాలని చెప్పగా సిబ్బంది అంతా స్థానికంగా నివాసం ఉంటున్నారని డిఎంహెచ్ఓ చెప్పారు. ప్రజల సమస్యలను పరిష్కరించే విధంగా ఉండాలని చైర్మన్ తెలిపారు. పార్లమెంటు సభ్యులు కలిశెట్టి అప్పలనాయుడు మాట్లాడుతూ సభ్యులు పరిధిలో ఉన్న సమస్యలను తెలియజేయాలి తప్ప వ్యక్తిగత దూషణలు, పార్టీల పై మాట్లాడకూడదని చెప్పారు. ఈ విషయాన్ని సభ్యులంతా గమనించాలని కోరారు. హిరమండలం జడ్పీటీసీ సభ్యులు బుజ్జి బాబు మాట్లాడుతూ కేన్సర్ వ్యాధితో బాధపడుతున్న ఒక వ్యక్తి మహాత్మాగాంధీ ఆసుపత్రికి వెళుతున్నారని, కేన్సర్ పేషెంట్లకు పెన్షన్ వచ్చే విధంగా అధికారులు చర్యలు తీసుకోవాలని కోరారు. పంచాయతీ రాజ్ శాఖ జిల్లా చేపడుతున్న అభివృద్ధి పనులు గూర్చి వివరించారు. అభివృద్ధి పనులు ఆపకుండా కొనసాగించి గ్రామాల అభివృద్ధి చేయాలని రణస్థలం సభ్యులు కోరారు. వంగర మండలం ఎంపిపి ఉత్తరావెల్లి సురేష్ ముఖర్జీ మాట్లాడుతూ 39 కోట్లుతో 29 పంచాయతీలకు అభివృద్ధి పనులకు మండలం నుండి తీర్మానం చేయగా కొన్ని పంచాయతీలకు మాత్రమే పనులు మంజూరు చేశారని, అన్ని గ్రామాలు అభివృద్ధి చెందాలని, మిగిలిన గ్రామాలకు నిదులు మంజూరు చేయాలని కోరారు.

ఉపాధి హామీ పథకంలి పై పిడి సుధాకర్ పనులు కావలసిన వారికి పనులు మంజూరు చేస్తామన్నారు. జి సిగడాం జడ్పీటీసీ సభ్యులు మాట్లాడుతూ ఉపాధి హామీ పనులు ప్రతీ గ్రామానికి ఒక్కో చెరువులకు నిధులు మంజూరు చేశారని, ఆ చెరువుల్లో పూడిక తీత పనులను మంజూరు చేయాలని కోరారు. హిరమండలం సభ్యులు బుజ్జి బాబు మాట్లాడుతూ మండలంలో కిడ్నీ బాధితులు పెరుగుతున్నారని, మండల ప్రజలకు వంశధార నుండి తాగునీరు సరఫరా చేయాలని కోరారు. అందుకు ప్రతిపాదనలు పంపుతామని ఎస్ఈ తెలిపారు. పౌర సరఫరాల శాఖలి పై జిల్లా మేనేజర్ శ్రీనివాసరావు మాట్లాడుతూ ధాన్యం సేకరణ పై వివరించారు. బూర్జ సభ్యులు మాట్లాడుతూ ధాన్యం రేటు చెప్పలేదని, ఏ రైతు ధాన్యాన్ని ఎక్కడకు తీసుకువెల్లాలో చెప్పలేదని చెప్పారు. ఈ సమావేశంలో జిల్లా జాయింట్ కలెక్టర్ ఫర్మాన్ అహ్మద్ ఖాన్ ఐటిడిఎ పిఓ యశ్వంత్ కుమార్, జడ్పీ సీఈవో ఎల్ఎస్వి శ్రీధర్ రాజు, జడ్పీటీసీ, ఎంపీపీలు, శ్రీకాకుళం, విజయనగరం, పార్వతీపురం మన్యం జిల్లాల జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

మందస తహశీల్దార్ కార్యాలయంలో ముటేషన్‌ల మాయాజాలం..!

విశాలాంధ్ర - మందస : ఓ తండ్రి పసుపు కుంకుమ నిమిత్తం తన కుమార్తెకు 30 సెంట్లు జీడి కొబ్బరి తోటను ఇస్తు మందస సబ్ రిజిస్టరు కార్యాలయం లో రిజిస్ట్రేషన్ చేసారు. ఈ భూమికి సంబంధించిన వన్ బి అడంగల్ ను కుమార్తె పేరును కాకుండా మందస తహశీల్దారు కార్యాలయం సిబ్బంది ఇతరుల పేరిట అడంగల్ 1బి మంజూరు చేసిన విషయం చర్చనీయాశం అయింది.దీనికి సంబంధించిన వివరాలు ఇలా ఉన్నాయి.మందస మండలం సువర్ణపురం గ్రామానికి చెందిన నర్తు గణపతిరావు కుమార్తె నర్తు విజయ లక్ష్మి పేరున 30 సెంట్లు భూమి ఏ ఏడాది ఆగస్టులో పసుపు కుంకుమ నిమిత్తం మందస సబ్ రిజిస్టరు కార్యాలయంలో రిజిస్ట్రేషన్ చేసారు.తండ్రి నుంచి 30 సెంట్లు భూమి పొందిన కుమార్తె విజయ లక్ష్మి సెప్టెంబర్ నెలలో మందస తహశీల్దారు కార్యాలయానికి ముటేషన్ కోసం దరఖాస్తు చేశారు. ఈ దరఖాస్తును పరిశీలించకుండా ముటేషన్ ను మంజూరుకు నిరాకరించి ఇతరుల పేర్లతో ఆడంగల్ 1బి మంజురుచేసారని తనకు తండ్రి ఇచ్చిన భూమిపై హక్కు లేకుండా చేసారని బాధితురాలు నర్తు విజయలక్ష్మి విలేకరుల వద్ద ఆవేదన వ్యక్తం చేసారు.తనకు చెందిన భూమి రికార్డులు ఇతరుల పేర్లను నమోదు చేసి తనకు అన్యాయం చేశారని ఆమె వాపోయారు. తహసీల్దార్ కార్యాలయం కు ఎన్నిసార్లు వెళ్లిన పట్టించి కోవడం లేదని తాను ఇచ్చిన దరఖాస్తులను తిరస్కరిస్తున్నారనీ ఆమె ఆవేదన వ్యక్తం చేసారు. ఈ విషయంపై జిల్లా కలెక్టరు, జేసి,ఆర్.డిఓలకు రాత పూర్వకంగా రిజిస్టరు పోస్ట్ ద్వారా ఫిర్యాదు చేసానని ఆమె తెలిపారు.తనకు న్యాయం చేయాలని కోరారు.

శ్రీ సత్య సాయిబాబా 99వ జయంతి వేడుకల్లో పాల్గొన్న ఎమ్మెల్యే బగ్గు

విశాలాంధ్ర - పోలాకి : పుట్టపర్తి సత్య సాయిబాబా 99 వ జయంతి వేడుకలు పోలాకి డోల కిల్లాం వెదుళ్ళవలస గ్రామాల్లో ఉన్న సత్య సాయిబాబా మందిరాలలో శ్రీ సత్య సాయి బాబా జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా శ్రీ సత్య సాయిబాబా జయంతి వేడుకలకు ఎమ్మెల్యే బగ్గు రమణమూర్తి సతీమణి సుగుణమ్మ దంపతులు ముఖ్య అతిథిగా హాజరై సత్య సాయి బాబాకు ప్రత్యేక పూజలు చేసి దర్శించుకున్నారు. అనంతరం పలువురు నిరు పేదలకు దుప్పట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ డీసీసీబీ బ్యాంకు చైర్మన్ డోల జగన్ నరసన్నపేట, పోలాకి మండల పార్టీ అధ్యక్షులు శిమ్మ చంద్రశేఖర్, మిరియాపల్లి వెంకటప్పలనాయుడు, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ ఖైరి భాస్కరరావు, ఆలయ కన్వీనర్ బరాటం రామారావు, కో కన్వీనర్ తూలుగు సాయి సందీప్, చలపతిరావు, సర్పంచ్లు లుకలాపు రాంబాబు, ఆర్.బి.రామన్న, డోల ఉదయ్ భాస్కర్, పొట్నూరు సత్యనారాయణ, కూటమి నాయకులు కార్యకర్తలు, సత్య సాయిబాబా భక్తులు గ్రామ ప్రజలు తదితరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

2 కేజీల 100 గ్రాముల గంజాయితో పట్టుబడిన నిందితుడు అరెస్టు

విశాలాంధ్ర - శ్రీకాకుళం స్పోర్ట్స్/క్రైం : శనివారం మధ్యాహ్నం మూడు గంటల సమయంలో శ్రీకాకుళం పట్టణంలో 80 అడుగుల రహదారి మార్గంలో అక్రమంగా కలియున్న 2 కేజీల 100 గ్రాములు గంజాయితో పట్టుబడిన నిందితుడిని అరెస్టు చేసి గంజాయిని స్వాధీనం చేసుకోవడం జరిగిందని శ్రీకాకుళం టౌన్ సర్కిల్ కార్యాలయంలో నిర్వహించిన పత్రిక సమావేశంలో శ్రీకాకుళం పట్టణ డిఎస్పి వివేకానంద వెల్లడించారు. వీరితోపాటు ఒకటో పట్టణ ఎస్ఐ తదితరులు శ్రీకాకుళం వన్ టౌన్ పోలీస్ స్టేషన్ లో నమోదు చేసిన కేసు వివరాలు పూర్వపరాలను వెల్లడించారు.

చల్లవానిపేటలో నీటి సరఫరా బంద్.. ప్రజలు ఇక్కట్లు

విశాలాంధ్ర - జలుమూరు : మండలం చల్లవాని పేట జగనన్న కాలనీలో గత నాలుగు రోజులుగా తాగునీటి సరఫరా బంద్ అయిందని అక్కడ కాలనీవాసులు తెలిపారు. మొదటే అంతంత మాత్రమే నీటి సరఫరా అయ్యేది. నేడు నాలుగు రోజులుగా పూర్తిగా నీటి సరఫరా బందు అయిందని దీంతో కుటుంబాలు అనేక ఇబ్బందులు పడుతున్నామని కాలనీ వాసులు తెలిపారు సుమారు. 150 ఇండ్లు ఉన్నాయి. కాలనీకి తక్షణమే అధికారులు పాలకులు పరిశీలించి తాగునీటి సమస్య పరిష్కరించాలని కోరారు. తాత్కాలికంగా స్థానిక ప్రజాప్రతినిధులు ప్రజల తాగునీటి కోసం ట్యాంకర్స్ సరఫరా చేస్తున్నట్లు కాలనీవాసులు తెలిపారు. శాశ్వతంగా నీటి సమస్యను పరిష్కరించాలని పలువురు కోరుతున్నారు.

విద్యార్థులకు విజ్ఞాన యాత్రల సందర్శన

విశాలాంధ్ర - రణస్థలం : మండల కేంద్రం లో యూత్ క్లబ్ బెజ్జిపురం" అను స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో ఇండియా లిటరసీ ప్రాజెక్టు (ఐఎల్‌పీ) బెంగుళూరు వారి సహకారముతో నిర్వహించబడుతున్న స్కూల్ రెడీనెస్ అండ్ బాలవికాస్ ప్రోగ్రాం లో భాగంగా శనివారం రణస్థలం మండలంలో హై స్కూల్ మరియు కళాశాల లో గల బాలల సంఘ లీడర్స్ కు సుమారుగా 34 మంది విద్యార్థులకు రణస్థలం మండల ప్రభుత్వాసుపత్రి, ఫైర్ స్టేషన్ మరియు పోలీస్ స్టేషన్ లకు విజ్ఞాన యాత్రకు తీసుకువెళ్లడం జరిగింది. ఈ సందర్భంగా పిల్లలకు ఆయా సంస్థల పనితీరును వారు అందించే సేవలను పిల్లలకు వివరించారు. ఈ కార్యక్రమం లో కమ్యూనిటీ ఆర్గనైజర్స్ వై.శంకరరావు, ఎ.రమణమూర్తి, కె. శ్రావణి, ఐ.రాధ అలాగే ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

కర్లమ్మ రహదారి ప్రారంభం

విశాలాంధ్ర - కొత్తూరు : మండలం కర్లెమ్మ పంచాయతీలో అభివృద్ధి పనులు శరవేగంగా జరుగుతున్నాయి.శనివారం కర్లెమ్మ పంచాయతీ నేతాజీ నగర్ కాలనీలో 4వార్డ్ లో సుమారు 3.5 లక్షల నిధులతో సి.సి రోడ్ పనులు గ్రామ సర్పంచ్ లోతుగడ్డ భగవాన్ నాయుడు ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మాజీ కొత్తూరు టీడీపీ మండల అధ్యక్షులు ఎద్దు దాసు నాయుడు, కర్లెమ్మ మాజీ సర్పంచ్ పడాల వెంకట కృష్ణ, ఎద్దు శ్రీను, వార్డ్ నెంబర్లు మునకాల సంతోష్, టొంపల రామకృష్ణ, మడపాన రాజారావు, కామాక హిమగిరి తదితరులు పాల్గొన్నారు.

ఎచ్చెర్ల సర్వసభ్య సమావేశంలో రసాబాస

విశాలాంధ్ర - శ్రీకాకుళం : ఎచ్చెర్ల మండల పరిషత్ కార్యాలయంలో శనివారం ఎంపీపీ మొదలవలస చిరంజీవి అధ్యక్షతన నిర్వహించిన సమావేశం రెండు మూడు సార్లు వాయిదా పడి చివరకి ఎలాంటి చర్చ లేకుండానే ముగిసింది. సమావేశం ప్రారంభం కాగానే ఎజెండాలోని ఇతర అంశాలపై చర్చ జరగాలని కుప్పిలి, కొంగరాం, బొంతలకోడూరు. జరజాం ఎంపీటీసీ సభ్యులు పట్టుబట్టారు. దీనిపై సభలో రభస జరిగింది. ఇతర అంశాలపై చర్చకు అనుమతి ఇవ్వకపోవడంతో ఎంపీటీసీ సభ్యులు బల్లాడ జనార్ధనరెడ్డి, జరుగుళ్ల విజయకుమారి, మాడు గుల జగదీశ్వరరావు, సీరపు శ్రీరామ్మూర్తిలు ఆందోళన చేశారు. సభ్యుల అనుమతి లేకుండా మండల పరిషత్ నిధులు, 15వ ఆర్థిక సంఘం నిధులతో సుమారు రూ.99 లక్షలతో పనులను కొన్ని గ్రామాలకే పరిమితం చేయడం పట్ల పలువురు ఎంపీటీసీ సభ్యులు వాదనకు దిగారు. దీంతో సభకు మధ్యాహ్నం 12 గంటలకు వాయిదా వేసినప్పటికీ, సభ్యులు మాత్రం సమావేశ మందిరంలోనే నిరసన కొనసాగించారు. తిరిగి సమావేశం ఆరంభమైన తర్వాత కుప్పిలి, కొంగరాం, జరజాం, బొంతలకోడూరు ఎంపీటీసీ సభ్యులను నాలుగు నెలల పాటు సస్పెన్షన్ చేస్తున్నట్లు ఎంపీడీవో హరిహరరావు నోటీసులు అందజేశారు. సస్పెన్షన్ చేస్తున్నట్లు ప్రకటించగానే ఎంపీటీసీ సభ్యులు మరింతగా ఆందోళనకు దిగారు. సభ నుంచి వీరిని బయటకు పంపాలని పోలీసులను ఎంపీడీవో కోరినప్పటికీ, తాము జోక్యం చేసుకోలేమని పోలీసులు నిరాకరించారు. తిరిగి మరోసారి సమావేశాన్ని సాయంత్రం 4 గంటలకు వాయిదా వేశారు. అధికారులు చాలా మంది లేకపోవడంతో శాఖాపరమైన చర్చ లేకుండానే సమావేశాన్ని ముగించారు. టీడీపీ, వైసీపీలో కొంత మంది ఎంపీటీసీ సభ్యులు గొంతు కలపడంతో సమావేశం రసాబాసగా మారింది.

ఏపీ మోడల్ స్కూల్‌కు జిల్లాస్థాయి బహుమతులు

విశాలాంధ్ర-సోంపేట : జిల్లాస్థాయిలో ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు నిర్వహించిన ఈ పోటీల్లో సోంపేట ఏపీ మోడల్ స్కూల్ విద్యార్థులు పలు బహుమతులను సొంతం చేసుకున్నారు. జిల్లాస్థాయిలో రాజ్యాంగ దినోత్సవం పోటీల్లో పాటల విభాగంలో మొదటి బహుమతిని మహమ్మద్ హుస్సేన్ సొంతం చేసుకున్నట్లు ప్రిన్సిపాల్ చిన్నాజీవర్మ తెలిపారు. అలాగే క్విజ్ పోటీల విభాగంలో ఏపీ మోడల్ స్కూల్ విద్యార్థులు శ్రీహర్ష, శ్రీవత్స, ఆయుష్, కృష్ణవర్ధన్, సాహిత్య విద్యార్థుల బృందం 3వ బహుమతిని సొంతం చేసుకున్నట్లు తెలిపారు. బహుమతులను శ్రీకాకుళంలో శనివారం జిల్లా విద్యాశాఖాధికారి చేతుల మీదుగా అందజేశారు. పోటీల్లో విజయాలు సాధించిన విద్యార్థులను స్థానిక ప్రిన్సిపాల్‌తో పాటు ఉపాధ్యాయులు, మోడల్ స్కూల్ విద్యా కమిటీ చైర్మన్ బీన ఈశ్వరరావు తదితరులు అభినందించారు.

ప్రభుత్వ నిబంధనలు గాలికి...!

- పల్లె పండుగ నిధులు పక్కదారి... - దాసోహమైన యంత్రాంగం

విశాలాంధ్ర-ఆమదాలవలస : ప్రభుత్వం ఎంతో చిత్తశుద్ధితో పల్లెలు అభివృద్ధి చెందాలని అప్పుడే సమాజం వృద్ధి చెందుతుందని ఆలోచనతో పల్లె పండగ పేరున పంచాయతీలకు ఉపాధి నిధులను మంజూరు చేశారు. కొంతమంది నాయకులు ఆ నిధులను పక్కదారి పట్టిస్తూ దుర్వి నియోగం చేస్తున్నారు అనే విమర్శలతో ఉన్నతాధికారులకు ఫిర్యాదులు అందాయి. పల్లె పండుగ నిధులు పక్కదారిపై అధికారులు ధృతరాష్ట్ర పాల న సాగిస్తున్నట్లు గ్రామస్తులు ఆరోపిస్తున్నారు. కనీ స నాణ్యతలు పాటించకుండా నివాస గృహాలకు రోడ్లు వేయడం గమనార్హం. వేసిన రోడ్లను కూడా క్యూరింగ్ చేయకపోవడం అక్కడ పనితనాన్ని తెలుపుతుంది. ప్రభుత్వ ఆశయాలకు విరుద్ధంగా తీర్మానాలు లేకుండానే పనులు నిర్వహిస్తున్నారు. రాష్ట్రవ్యాప్తంగా 13000 పంచాయితీలలో గ్రామ సభలో నిర్వహించి ఆయా గ్రామాలకు అవసర మైన నిధులను మంజూరు చేశారు. అంతేకాకుం డా ఎక్కడి నుండి ఎక్కడి వరకు పనులు చేర్పించా లి, ఆ పనులలో చేయవలసిన నిబంధనలు అందుకు తగిన అంచనా తదితర అంశాలతో నిధులు విడుదల చేసి సంబంధిత నేతలు శంకు స్థాపనలు కూడా చేశారు. అందులో భాగంగానే వంజంగిపేట గ్రామానికి 20 లక్షల 70 వేల రూపా యలు 362 మీటర్లు సిసి రోడ్, సైడ్ కాలువతో నిర్మాణం చేసేందుకు మంజూరు చేశారు. ప్రభు త్వం విడుదల చేసిన ఆర్డర్లో ఒకే పని చేసేందుకు నిధులు విడుదల చేశారు. నిబంధనలు పక్కకి నెట్టి గ్రామంలోని అధికార దర్పణంతో అనుయా యుల ఇంటికి రోడ్డు సౌకర్యం కల్పించేందుకు తీర్మానాలు చేసినట్లు తెలిసింది. ఇద్దరు అన్యా యుల ఇంటికి సిమెంట్ రోడ్డు వేసేందుకు గ్రామ సర్పంచ్ నేతృత్వంలో పనులు ప్రారంభించారు. పైడి వెంకటరమణ, ఉమామహేశ్వరరావు జిల్లా కలెక్టర్కు ఫిర్యాదు చేశారు. తమ సొంత స్థలం నుంచి టిడిపి అనుచరుడి ఇంటికి రోడ్డు వేయడా న్ని అడ్డుకున్నారు. సింగూరు సూర్యారావు, పైడి కృష్ణారావు వెళ్లేందుకు రోడ్డు వేసి వేరే అతని ఇంటి కి వెళ్లకుండా అడ్డంగా గోడ నిర్మించారు. ఇటు వంటి విషయాలను గ్రామస్తులు తిరస్కరించి నప్ప టికీ అనుయాయుల ప్రాపకం కోసం సర్పంచ్ ఆరా టం పై గ్రామస్తులు విమర్శలు గుప్పిస్తున్నారు. పొన్నాడ ఉగ్రం, రాజేష్, సత్యం కుమారులు ఫిర్యా దుతో పనులు నిలుపు చేశారు. ప్రభుత్వ ధనాన్ని వ్యక్తిగత ఉపయోగాలకు వినియోగిస్తున్నారు అన్న ఆరోపణలు ఉన్నాయి. సింగూరు సూర్యా రావు పెరడ కు వెళ్లేందుకు రోడ్డు వేయటం గమ నార్హం. సనపల రామచంద్ర ఇంటి నుంచి పక్కనే ఉన్న మూడు మీటర్ల దూరం ఉన్న బాలకృష్ణ ఇంటికి రోడ్డు వేసేందుకు తీర్మానం చేయటం ఆ గ్రామంలో వింత పోకడగా చర్చించుకుంటున్నారు.

పల్లె పండుగ నిధులు పక్క దారి... పల్లె పండుగ పేరుతో గ్రామాల అభివృద్ధికి ప్రభు త్వం నిధులు మంజూరు చేసింది. ముందుగా పంచాయతీ తీర్మానం, లేక గ్రామసభ తీర్మానం ఉన్న పనులకు ప్రాధాన్యతని ఇచ్చారు. ఆ పనులు పూర్తి చేసిన తర్వాత రెండో విడతలో మరికొన్ని నిధులు మంజూరుకు ప్రభుత్వం గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. ఇది ఎలా ఉండగా సర్పంచులు వారి ఇష్టానుసారం నిధులను దుర్వినియోగం చేస్తూ వారి అన్యాయులకు కట్ట పెట్టేందుకు రోడ్డు నుండి వారి ఇంటి గుమ్మానికి మూడు అడుగుల రోడ్లు వేసి పబ్బం గడుపుతున్న అంశం గట్టుముడిపేట లో వెలుగు చూసింది. గురుగుబెల్లి సత్యం ఇంటి నుంచి బాత్రూం కి వెళ్లే మధ్య స్థలంలో రోడ్డు వేయ డం వింత పరిణామం. ప్రభుత్వ ధనాన్ని ప్రజావస రాలకు కాకుండా వ్యక్తిగత స్వార్థాలకు వినియోగిం చటం పై గ్రామస్తులు విమర్శలు గుప్పిస్తున్నారు. రోడ్డు నుండి గురుగుబెల్లి సూర్పనాయుడు ఇంటికి రెండు అడుగుల వెడల్పుతో బాట వేశారు. ఇలా ఇష్టానుసారం పల్లె పండుగ నిధులను స్వప్రయోజ నాలకు వినియోగించినట్లు తెలుస్తుంది.

అధికారానికి దాసోహం...

అధికార పార్టీ నాయకులు అడుగులకు మడుగులొత్తే విధంగా అధికారుల వ్యవహార శైలి ఉందని వంజ పేట గ్రామస్తులు ఆరోపిస్తున్నారు. గ్రామసభ తీర్మానం మేరకు గ్రామానికి 362 మీటర్లు సిమెంట్ రోడ్డు, కాలవ నిర్మాణానికి నిధులు 20 లక్షల 70 వేలు మంజూరయ్యాయి. నిధులు మంజూరు అయిన తర్వాత తీర్మానాలు మార్పు చేసి కొత్త పనులు చేసేందుకు స్థానిక అధికార పార్టీకి చెందిన నాయకులు ప్రతిపాదన చేయగా అధికార యం త్రాంగం చూసి చూడనట్లు వ్యవహరించారు. గ్రామంలో జరుగుతున్న పనుల తీరుపై గ్రామస్తులు జిల్లా కలెక్టర్కు ఫిర్యాదు చేశారు. దీంతో లెక్కలు ఒక్కసారిగా బయటపడ్డాయి. పనులు మంజూరైన తర్వాత చేసిన ప్రతిపాదనలో ఎక్కడ గ్రామ సభ నిర్వహించిన సమయము గాని తేదీలు కానీ వేయ కపోవడంతో వివాదాలు మొదలయ్యాయి. గ్రామం లో జరుగుతున్న వింత పరిణామాలపై గ్రామస్తులు విస్మయం చెందుతున్నారు.

ఈ విషయమై ఎంపీడీవో రోణంకి వెంకట్రావును వివరణ కోరగా పంచాయతీరాజ్ ఇంజనీరింగ్ అధికారి పరిశీలన చేస్తున్నారని తెలిపారు. గ్రామం లో ముందుగా ఇచ్చిన తీర్మానం ప్రకారం కాకుండా కొంత మంది వ్యక్తుల స్వప్రయోజనం కోసం వారి ఇంటికి రోడ్లు నిర్మించడంపై పంచాయతీరాజ్ ఏఈ జ్యోతిని ప్రశ్నించగా తనకేమీ తెలియదని పనులు ప్రారంభించాలని తెలిసి రికార్డింగ్ కి వెళ్ళామన్నా రు. అదే సమయంలో డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ చంద్రశేఖర్ కలుగజేసుకొని ఏ పని అయి నా అభివృద్ధి కోసమే కదా అని సమాధానాన్ని దాటివేశారు. నాణ్యతల విషయమై ప్రశ్నించగా ఇప్పుడే గ్రామస్తులు చేసిన ఫిర్యాదు అందిందని దానిపై పరిశీలన చేస్తామని అన్నారు.

అపార్ డేటాను త్వరితగతిన నమోదు చేయాలి

విశాలాంధ్ర-నరసన్నపేట : అపార్ డేటాను త్వరితగతిన ఆన్‌లైన్‌లో నమోదు చేయాలని మండల విద్యాశాఖాధికారి, యు.శాంతారావు అన్నారు. శనివారం ఆయన పట్టణంలో పలు ప్రైవేట్, ప్రభుత్వ జూనియర్ కళాశాలలను సందర్శించారు. ఈ సంధర్భంగా ఆయన కళాశాలల ప్రిన్సిపాల్స్‌తో మాట్లాడుతూ ఆధార్ కేంద్రాల్లో త్వరగా పుట్టిన తేదీలను, విధ్యార్థుల ఇంటి పేర్లను, ఆధార్ కార్డులో తప్పులను సరిచేసుకోవాలన్నారు. ఈ నెలఖరు నాటికి సరిచేసిన ధృవపత్రాలను సంబంధింత పాఠశాలలకు, కళాశాలలకు అందచేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ప్రైవేట్, ప్రభుత్వ జూనియర్ కళాశాలల ప్రిన్సిపాల్స్ పాల్గొన్నారు.

శ్రీఅభయాంజనేయ స్వామి తిరువీధి మహోత్సవం

విశాలాంధ్ర-జలుమూరు : జలుమూరు మండలంలో జోనంకి గ్రామంలో కొలువైయున్న శ్రీ అభయాంజనేయ స్వామి కార్తీక శనివారం రాత్రి వెలములవానిపేట గ్రామంలో భారీగా స్వామి వారి తిరువీధి కార్యక్రమం జరిగింది. పలువురు భక్తులు స్వామిని దర్శించి తీర్థప్రసాదాలు స్వీకరించారు. మారుమూల గ్రామాల్లో ఇటువంటి భక్తి భావాలు ఉండడం పలువురు ఆనంద వ్యక్తపరిచారు.

లోక్ అదాలత్‌లో ఎక్కువ కేసులు రాజీ చేయండి

- జిల్లా న్యాయ సేవాధికార సంస్థ, చైర్మన్, జిల్లా ప్రధాన న్యాయమూర్తి, జూనైద్ అహ్మద్ మౌలానా

విశాలాంధ్ర-శ్రీకాకుళం: రానున్న లోక్ అదాలత్ లో ఎక్కువ కేసులు రాజి చేయమని జిల్లా న్యాయ సేవాధికార సంస్థ, చైర్మన్, జిల్లా ప్రధాన న్యాయమూర్తి, జూనైద్ అహ్మద్ మౌలానా అన్నారు. గౌరవ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర న్యాయ సేవాధికారి సంస్థ వారి ఆదేశాల మేరకు జిల్లా ప్రధాన న్యాయమూర్తి, జిల్లా న్యాయ సేవఅధికారి సంస్థ వారు స్థానిక జిల్లా కోర్టు భవనం నందు జిల్లా లో గల న్యాయమూర్తులు అందరితో ఆన్లైన్లో సమావేశం ఏర్పాటు చేశారు. డిసెంబర్ 14వ తేదీ జరుగనున్న లోక్ ఆధాలాత్ లో ఎక్కువ కేసులు రాజి చేయమని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి న్యాయ సేవాధికార సంస్థ ఆర్.సన్యాసి నాయుడు, న్యాయవాదులు పాల్గొన్నారు.

చదువు ఓ సౌభాగ్యం.. సంస్కారం ఓ మాధుర్యం

హైదరాబాద్‌లో రాంబుద్ది గణపతి ఉవాచ

విశాలాంధ్ర-సోంపేట : చిన్ననాటి చదువులు మనిషికి ఒక సౌభాగ్యమని చదువుతో పాటు సంస్కారం అలవాటు చేస్తే జీవితానికి ఒక మాధుర్యం లాంటిదని, చదువు విజ్ఞానాన్ని పెంపొందిస్తే సంస్కారం మనిషిని మానసిక ఆందోళనల నుంచి విముక్తి కలిగించే అంతరంగిక ఆయుధమని ప్రముఖ మనోవికాస నిపుణులు రాంబుడి గణపతి విద్యార్థులకు హితవు పలికారు. శనివారం హైదరాబాద్‌లోని లింగంపల్లి ఉన్నత పాఠశాలలో మనో వికాస తరగతులు నిర్వహిస్తూ ఉన్నతమైన వ్యక్తిత్వ లక్షణాలు నిండుగా ఉంటే జీవితానికి అండగా నిలబడుతూ నిశ్చలమైన మానసిక స్థితి అనుభూతి కలుగుతుందని తెలిపారు. తల్లిదండ్రులు, గురువులు హితబోధకులు సమాజాన్ని అర్థం చేసుకుని పెడదోరణులకు ఆమడ దూరంలో ఉండగలుగుతారని ఉద్భోదించారు. సంస్కారవంతమైన నడవడికతో జీవితంలో ఎదురైన అడ్డుదారులను తొలగించి వేస్తుందని తెలిపారు. విద్యార్థి దశలో అనైతిక ప్రవృత్తి అలవాటైతే జీవితం అనర్థాలకు దారి తీస్తుందని సూచనలు చేశారు. నేను నా కుటుంబం నా సమాజం అనే విశాల సహృదయులుగా తయారైతే అదే జీవిత పరమార్థమని ఉద్ఘాటించారు.

స్వచ్ఛమైన కల్లునే విక్రయించాలి

విశాలాంధ్ర-సోంపేట : సోంపేట ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ శాఖ పరిధిలో గీత కార్మిక సొసైటీలకు చెందిన సభ్యులు స్వచ్ఛమైన కల్లును విక్రయించాలని ఎక్సైజ్ సీఐ కె.బేబీ పేర్కొన్నారు. గీత కార్మిక సొసైటీల ప్రతినిధులతో శనివారం తన కార్యాలయంలో మాట్లాడారు. కల్లులో ఎటువంటి కల్తీ జరిగినా చట్టపరమైన చర్యలు తప్పవని హెచ్చరించారు.

వెయ్యి లీటర్ల బెల్లం ఊట ధ్వంసం: శనివారం సోంపేట సర్కిల్ పరిధిలో మందస మండలంలో ఎక్సైజ్ శాఖ, ఎఫ్‌పిఎఫ్ పలాస బృందం జరిపిన సంయుక్త దాడుల్లో కొండలోగాం తదితర గ్రామాల్లో వెయ్యి లీటర్ల బెల్లం ఊటలను ధ్వంసం చేసినట్లు సీఐ బేబీ తెలిపారు.

ఘనంగా రాఘవన్న, వీర్రాజుల వర్ధంతి సభ

విశాలాంధ్ర-దేవీపట్నం : మండలంలోని చిన భీం పల్లి గ్రామంలో కామ్రేడ్ నక్కా రాఘవ కామ్రేడ్ పూసం వీర్రాజుల వర్ధంతి సభ శనివారం అఖిల భారత రైతు కూలీ సంఘం, సిపిఐ (న్యూ డెమోక్రసీ)పార్టీలకు చెందిన సుమారు 100మంది సభ్యులతో ఘనంగా నిర్వహించారు. అమరులైన పిట్టా వీరబ్బాయి సంతాప సభ ఘనంగా జరిగింది. ఈ సభకు కె మురళీ అధ్యక్షత వహించగా సి పి ఐ (ఎమ్ ఎల్)న్యూ డెమోక్రసీ జిల్లా నాయకులు కుంజా దూలయ్య మాట్లాడుతూ కామ్రేడ్ నక్కా రాఘవ కామ్రేడ్ పూసం వీర్రాజులు దేవీపట్నం మండలంలోని భూస్వాములచే హత్య కావించ బడ్డారన్నారు. వీరితో పాటు చిన భీం పల్లి గ్రామంలో పార్టీ సభ్యులు విట్టం వీరబ్బాయి కొమరం మూల స్వామి తదితరులు అనారోగ్యం తో అమరులు అయ్యారన్నారు. అమరుల చిత్ర పటాలకు పూల మాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సభలో ఏఐకె ఎమ్ఎస్ జిల్లా నాయకులు మాట్లాడుతూ ప్రస్తుత ప్రభుత్వాలు ఎన్నికల్లో ఇచ్చిన హామీలు అమలు చేయాలని నిత్యావసర వస్తువుల ధరలు తగ్గించాలని పెంచిన విద్యుత్ చార్జీలు తక్షణమే తగ్గించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. పీవోడబ్ల్యూ రాష్ట్ర కార్యదర్శి పి అనసూయ మాట్లాడుతూ కేంద్రంలోని నరేంద్ర మోడీ ప్రభుత్వం అనుసరిస్తున్న ప్రవేటీ కరణ విధానాలు వలన స్వదేశీ విదేశీ కార్పొరేట్ శక్తులకు దేశ సంపదను దోచు పెడుతున్నారని నిరుద్యోగ సమస్య రోజు రోజుకు పెరుగుపోతుందని విమర్శించారు. దేవీపట్నం మండల ఏఐ కె ఎమ్ ఎస్ నాయకులు రాయి భీమరాజు మల్లెపూడి భూరయ్య పీవోడబ్ల్యూ నాయకులు వెంకటలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

చింతపల్లి ఆసుపత్రిలో అరుదైన శస్త్ర చికిత్స

ఆసుపత్రి సూపరింటెంట్ ప్రభావతి

విశాలాంధ్ర-చింతపల్లి : మోకాళ్ళ అరుగుదలతో బాధపడుతున్న వ్యక్తికి స్థానిక ఆసుపత్రిలో అరుదైన శస్త్ర చికిత్స నిర్వహించడం జరిగిందని ఆసుపత్రి సూపరింటెంట్ ప్రభావతి అన్నారు. శనివారం ఆమె మాట్లాడుతూ మోకాళ్ళ నొప్పితో స్థానిక ఆసుపత్రికి వచ్చిన వ్యక్తికి ఎముకుల విభాగం వైద్యాధికారి ఈ. సాయి క్రిష్ణ మోకాళ్లు అరిగిపోయినట్లు గుర్తించి ప్లేట్లెట్స్ రిచ్ ప్లాస్మాని ఇచ్చి వైద్యం చేయడం జరిగిందని, ఇటువంటి వైద్యం మన ఏజెన్సీ ప్రాంతంలో ప్ర ప్రథమముగా నిర్వహించడం జరిగిందన్నారు. ఇకపై కాళ్లు, మడమ, మోకాళ్ళ నొప్పులతో బాధపడేవారు స్థానిక ఆసుపత్రికి వచ్చి ఎముకల విభాగం వైద్యాధికారి సాయి కృష్ణను సంప్రదించాలన్నారు. ప్రైవేటు ఆసుపత్రులలో ఇటువంటి శస్త్ర చికిత్స 20 వేల నుంచి 30 వేల రూపాయల వరకు ఖర్చు అవుతుందని అటువంటి శస్త్ర చికిత్సను ఇక్కడ ఉచితంగా నిర్వహించడం జరిగిందన్నారు. ఇటువంటి అవకాశాలను నొప్పులతో బాధపడుతున్న ఈ ప్రాంతీయులు సద్వినియోగం చేసుకోవాలని ఆమె సూచించారు. ఈ శస్త్ర చికిత్సలో స్థానిక వైద్యాధికారి సాయికృష్ణ తో పాటు స్థానిక వైద్యాధికారి రమేష్, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

దొంగ దొరికాడు.... సొత్తు దొరికింది

సీఐ శ్రీనివాసరావు వెల్లడి

విశాలాంధ్ర-పోలాకి: సత్య సాయి బాబా మందిరంలో ఈనెల 20 వ తేదీన వెండి ఆభరణాలు దొంగలించిన నేరస్థుడును సీసీ కెమెరాల ఆధారంగా సమాచారం మేరకు నిందితుడుని పట్టుకొని కేసు నమోదు చేసినట్లు సిఐ శ్రీనివాస్ రావు శనివారం మీడియాకు తెలిపారు. ఈ మేరకు ఆయన మాట్లాడుతూ సారవకోట మండలం మదనాపురం గ్రామానికి చెందిన పాత ముద్దాయి పోల మహంతి ప్రసాదరావును సమాచారం మేరకు నేషనల్ హైవే జమ్ము ఫ్లై ఓవర్ బ్రిడ్జి వద్ద పోలీస్ యంత్రాంగం సమాచారం మేరకు మాటు కాసి పట్టుకున్నట్లు తెలిపారు. వివరాల్లోకి వెళితే ఈనెల 20వ తేదీ ఉదయము ఎనిమిది గంటలకు భక్తుడు రూపంలో ఆలయంలోకి ప్రవేశించి బాబాని నమస్కరించి శిరిడి సాయిబాబా వెండి కిరీటం 121 గ్రాములు 50 గ్రాములు వెండి రుద్రాణి 18 గ్రాములు వెండి పళ్లెం 272 మొత్తం 461 గ్రాములు వెండి అభరణాలను దొంగలించిన సంగతి తెలిసిందే. ఈ మేరకు ఆ వెండి ఆభరణాలను ముద్దాయి నుండి స్వాదిన పరుచుకున్నట్లు ఆయన తెలిపారు. ఎస్సై రంజిత్ వి ఆదినారాయణ పోలీసులు ఉన్నారు.

విజయభాస్కర్ పుట్టినరోజు సందర్భంగా స్కూల్ పిల్లలకు ప్లేట్లు, గ్లాసులు పంపిణీ



విశాలంధ్ర-చింతూరు : రంపచోడవరం నియోజకవర్గ తెలుగు యువత మతం విజయభాస్కర్ జన్మదిన సందర్భంగా చింతూరు మండల అధ్యక్షుడు ఇల్లా చిన్నారెడ్డి ఆధ్వర్యంలో చింతూరు శబరి ఒడ్డు ఎంపీపీ స్కూల్‌నందు పుట్టినరోజు వేడుకలు ఘనంగా నిర్వించారు. ఈ సందర్భంగా స్కూల్ పిల్లలకు స్వీట్స్, బిస్కెట్లు పంచిపెట్టారు. మధ్యాహ్నం భోజనం తినడానికి పిల్లలకు స్టీల్ ప్లేట్‌లు, గ్లాసులు పంచిపెట్టారు. ఈ కార్యక్రమంలో సయ్యద్ ఆసీఫ్, సురేష్ చౌదరి, శ్రీరామ్ రెడ్డి, కట్ట శంకర్, శ్యామల వినోద్, రవికుమార్, మని, శేఖర్ స్వరూప, లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

నాటుసారా, అక్రమ మద్యంపై అవగాహన సదస్సు

విశాలాంధ్ర-గరుగుబిల్లి: మండలంలోని సన్యాసిరాజుపేట గ్రామంలో శనివారం నాటుసారాయి, అక్రమ మద్యంపై అవగాహన సదస్సుని ఎక్సైజ్ సిఐ డి.పద్మావతి ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈకార్యక్రమంలో గ్రామ ప్రజలు, ఎక్సైజ్ అధికారులు, మహిళా పోలీస్, సచివాలయం సిబ్బంది పాల్గొన్నారు. సీతానగరం స్టేషన్ పరిధిలో ఎటువంటి అక్రమ మద్యం అమ్మకాలు మరియు నాటు సారాయి విక్రయాలు జరిగినచో 944090 2373 నెంబర్ కు సమాచార ఇవ్వాలని ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ స్టేషన్ సీతానగరం సిఐ తెలిపారు.

వైభవంగా శ్రీ సత్యసాయి బాబావారి 99వ జయంతి వేడుకలు

విశాలాంధ్ర-నరసన్నపేట : పట్టణంలోని మారుతీనగర్-1వ వీధిలో వున్న శ్రీ సత్యసాయి మందిరంలో శనివారం భగవాన్ శ్రీ సత్యసాయి బాబావారి 99వ జన్మదినోత్సవ వేడుకలు అత్యంత వైభవంగా మందిరం ప్రతినిధులు నిర్వహించారు. ఈ సంధర్భంగా వేకువజామున ఓంకారం, సుప్రభాతం, 99జ్యోతులతో నగర సంకీర్తన అనంతరం సామూహిక మంగళహారతి నిర్వహించారు. అనంతరం మందిరం పూర్వపు కన్వీనర్, వూణ్ణ వైకుంఠరావు జ్యోతి ప్రజ్వలన చేయగా, డా.బెండి ఆనందరావు స్వామివారికి పుష్పాలంకరణ చేశారు. అలాగే మందిరం కన్వీనర్, ఎం, ఎల్.నాయుడు పతాకావిష్కరణ చేయగా, మాజీ ఎంపిటిసి, జామి వెంకటరావు మంగళ హారతి ఇచ్చారు. అనంతరం సత్యవరాగ్రహార పురోహితులు, మావుదూరి సత్యానంద్ శర్మ ఆధ్వర్యంలో శ్రీ సత్యసాయి దివ్య వ్రతములు నిర్వహించి, మధ్యాహ్నం 12గంటలకు మహా నారాయణ సేవ నిర్వహించారు. సాయంత్రం 4గంటలకు మహా నగర సంకీర్తనలో బాబా భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. 6గంటలకు నామ సంకీర్తన, ఊయల సేవ అనంతరం కేక్ కటింగ్ చేసి, 108ప్రసాదములు నివేదించి, హారతి ఇచ్చారు. ఈ కార్యక్రమంలో జోనల్ కన్వీనర్, వి.వి.ఎస్.ఎన్.మూర్తి, జిల్లా మహిళా సేవాదళ్ కో-ఆర్డినేటర్, ఎం.అమ్మాయమ్మ, సమితి కన్వీనర్, ఎమ్.ఎల్.నాయుడు, ఆర్.అప్పలస్వామి, రత్నప్రభ, రత్నకుమారి, గోపాలరావు, కూరాకుల ఆదినారాయణ, రామచంద్రరావు, కె.జ్యోతి, ఎల్వీ రమణ, జగదీశ్వరరావు, ఉమామహేశ్వరరావు, పాటోజు నాగేశ్వరరావు, కోరాడ వైకుంఠరావు పాల్గొన్నారు.

అంతర వర్సిటీ పోటీలకు క్రీడాకారుల ఎంపిక

విశాలాంధ్ర-ఎచ్చెర్ల: అంతర వర్సిటీ స్థాయిలో జరగనున్న బాడ్మింటన్, వెయిట్ లిఫ్టింగ్ క్రీడల్లో డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ యూనివర్సిటీ తరపున పాల్గొనే విద్యార్థినుల బృందాన్ని ఎంపిక చేశారు. విశ్వేశ్వరయ్య సాంకేతిక విశ్వ విద్యాలయం (బెల్గాం, కర్ణాటక) ఈ నెల 26 నుంచి 28 వతేదీ వరకు బాడ్మింటన్ పోటీలకు ఎల్. పార్వతి (శ్రీ వెంకటేశ్వర క్రీడా కళాశాల), వై.హేమ (డాక్టర్ బీఆర్ఏయూ ఇంజనీరింగ్ కళాశాల), జీసీఎస్ఆర్ కళాశాలకు చెందిన కె.నాగమణి, ఎం. అశ్విని, శెట్టి లిల్లీలు ఎంపికయ్యారు. అలాగే ఆచార్య నాగార్జున యూనివర్సిటీ (గుంటూరు)లో ఈ నెల 26 నుంచి 28వ తేదీ వరకు జరగనున్న సౌత్ వెస్ట్ వెయిట్ లిఫ్టింగ్ పోటీలకు డి.హేమశ్రీ (విద్యాధరి డిగ్రీ కళాశాల), జి.వర్షిత (శారద డిగ్రీ కళాశాల), ఎస్. ఝాన్సీరాణి (ప్రభుత్వ డిగ్రీ కళాశాల, టెక్కలి) లను ఎంపికచేశారు. ఈ బృందాలను వర్సిటీ వీసీ ప్రొఫెసర్ కేఆర్ రజని, రిజిస్ట్రార్ పి.సుజాత, వర్సిటీ ఆర్ట్స్ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఎం. అనూరాధ, స్పోర్ట్స్ డీన్ డాక్టర్ పి.రవికుమార్, పీడీ డాక్టర్ ఎం.శ్రీనివాసరావు శనివారం అభినం దించారు.

ఎపియుడబ్ల్యూజె జిల్లా కమిటీ కార్యవర్గ సమావేశం నిర్వహణ

విశాలాంధ్ర-బెలగాం : పార్వతీపురం మన్యం జిల్లా ఎపియుడబ్ల్యూజె జిల్లా కమిటీ కార్యవర్గ సమావేశం బెలగాం రైతు బజార్ సమీపంలో ఉన్న రిటైర్డ్ ఎంప్లాయిస్ సంఘ భవనంలో నిర్వహించారు. సమావేశంలో పలు అంశాలపై చర్చించారు. జర్నలిస్టుల పిల్లల ఫీజు రాయితీపై సోమవారం కలెక్టర్ కార్యాలయంలో మరల వినతిపత్రం అందచేయుటకు సమావేశంలో నిర్ణయించారు. ఎపియుడబ్ల్యూజె అనుబంధంగా ఉన్న సామ్నా (చిన్న పత్రికలు) జిల్లా అధ్యక్షునిగా ఆర్వీఎస్ కుమార్, కార్యదర్శిగా వై. ఈశ్వరరావు (పాలకొండ), కోశాధికారిగా ఎస్. శ్రీనివాసరావు (గుమ్మలక్ష్మీపురం) లను అలాగే ఎపియుడబ్ల్యూజె జిల్లా కమిటీలో ప్రత్యేక ఆహ్వానితులుగా పాణిగ్రాహి సత్యనారాయణ, ఆర్వీఎస్ కుమార్, మంతిని రమేష్ లను ప్రకటించారు. డిసెంబర్ 1వ తేదీన సమావేశం నిర్వహించి ఎపియుడబ్ల్యూజె ఆధ్వర్యంలో పార్వతీపురం ప్రెస్ క్లబ్ ఏర్పాటుకు నిర్ణయం తీసుకున్నారు. సమావేశంలో ఎపియుడబ్ల్యూజె జిల్లా అధ్యక్ష, కార్యదర్సులు ఎ. కిషోర్, జి. శ్రీనివాసరావు, కోశాధికారి సాలాపు అనంతరావు, ఉపాధ్యక్షులు జి. గోపాల్, సీనియర్ పాత్రికేయులు పాణిగ్రాహి సత్యనారాయణ, ఆర్వీఎస్ కుమార్, ఆర్. సుధాకర్, కోమటి శ్రీనివాసరావు, ఎ. జయంత్, బి. రాజశేఖర్, ఉమా మహేశ్వరరావు, భగవాన్ దాస్, జిల్లా కార్యవర్గ సభ్యులు పాల్గొన్నారు.

తెలుగుదేశం పార్టీ సభ్యత్వ కార్యక్రమం

విశాలాంధ్ర-దేవీపట్నం : రాష్ట్ర ముఖ్య మంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆదేశాలతో స్థానిక శాసన సభ్యులు మిరియాల శిరీషా దేవి ఆధ్వర్యంలో తెలుగుదేశం పార్టీ సభ్యత్వ కార్యక్రమం విరివిగా చేపడుతున్నట్టు మండల పార్టీ అధ్యక్షులు మరిశెట్ల వెంకటేశ్వర రావు శనివారం తెలిపారు. ఇందులో భాగంగా మండలంలోని చిన భీం పల్లి గ్రామంలో సుమారు 100మంది ని పార్టీ లో చేర్చుతూ సభ్యత్వాలు ఇచ్చినట్టు తెలిపారు. ఈ కార్యక్రమం లో రాష్ట్ర తెలుగు యువత కార్యదర్శి చవలం శివరామ కృష్ణ యూనిట్ ఇంచార్జీ కొమరం మల్లేశ్వర రావు మాజీ ఎంపిటిసి శారపు రాంబాబు బాపన్న దొర సీతమ్మ పందుదోరకొవ్వాడ కృష్ణ శ్రీను తదితరులు పాల్గొన్నారు.

యువకుడు మృతి!

విశాలాంధ్ర-మెళియాపుట్టి: అనుమానాస్పద స్థితిలో

యువకుడు మృతి చెందిన సంఘటన మండలంలో శనివారం నాడు వెలుగు చూసింది. దీనికి సంబంధించి పోలీసులు తెలిపిన వివరాలు ప్రాప్తికి పూండి పర్లాకిమిడి రహదారి మార్గంలో జోదూరు గ్రామ సమీపంలో శనివారం నాడు రోడ్డు పక్కన పొదలలో ఓ మృతదేహం ఉందని స్థానికులు అందించిన సమాచారం మేరకు సంఘటనా స్థలాన్నికి స్థానిక ఎస్ఐ రమేష్ బాబు వెళ్లి పరిశీలించారు. తమ కుమారుడు కోటిలింగాల సోమేశ్వరరావు (28) కనిపించడం లేదని దుర్బలపురం గ్రామానికి చెందిన మృతుని తల్లిదండ్రులు మల్లేశ్వరరావు, రాజేశ్వరిలు గురువారం ఫిర్యాదు చేయడంతో ఎస్ఐ కేసు నమోదు చేశామని, ఈ క్రమంలో అనుమానంతో వారికి సమాచారం అందివ్వడంతో సంఘటనా స్థలానికి వచ్చి మృతదేహం చూసి తమ కుమారుడుదేనని వారు తెలిపారన్నారు. శవపంచనామా నిర్వహించి మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం పాతపట్నం సామాజిక ఆసుపత్రికి తరలించారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ రమేష్ బాబు తెలిపారు. పోలీసులు మరింత లోతుగా దర్యాప్తు చేసినట్లయితే జరిగిన సంఘటనకు సంబంధించి పూర్తిస్థాయిలో వివరాలు తెలుస్తాయని ఈ ప్రాంతీయులు కోరుతున్నారు.

1061- వరి రకాన్ని పరిశీలించిన ఏపి సీడ్స్ జిల్లా మేనేజర్

విశాలాంధ్ర-నరసన్నపేట : మండలంలోని సత్యవరం గ్రామంలో సుమారు 27ఎకరాల్లో పండించిన 1061-వరి రకాన్ని ఏ.పి సీడ్స్ జిల్లా మేనేజర్, పి.బాలకృష్ణ శనివారం పరిశీలించారు. విత్తనోత్పత్తి పథకంలో భాగంగా ఏ.పి సీడ్స్ గతంలో అందించిన 1061 - వరి విత్తనాలను సత్యవరం గ్రామానికి చెందిన ఆదర్శ రైతులకు అందచేయటం జరిగింది. దీనిలో భాగంగా కోతకు వచ్చిన వరిని పరిశీలించి, మరలా ఏ.పి సీడ్స్‌కు ఈ విత్తనాలు అమ్మకాలు చేస్తారు. ఈ సంధర్భంగా జిల్లా మేనేజర్, బాలకృష్ణ మాట్లాడుతూ తెగులును తట్టుకొని, అధికంగా దిగుబడి ఇచ్చే ఈ 1061-వరిని రబీలో కూడా పండించవచ్చున్నారు. తక్కువ ఖర్చుతో ఎక్కువ దిగుబడి అందించే ఈ వరిని రైతులు పండించి, ఆర్థికంగా ఎదగాలన్నారు. ఈ కార్యక్రమంలో ఏ.పి సీడ్స్ ప్రొడక్షన్, మార్కెట్ మేనేజర్, బి.జలంధర్, సీడ్స్ అధికారి(విజయవాడ), టి.శివజ్యోతి, వ్యవసాయశాఖ ఏడి, కె.రవీంద్రభారతి, ఏవో, కె.సునీత, ఆదర్శ రైతులు, ఆరంగి కోటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ అధ్యక్షుడు లక్కరాజు రామారావు జిల్లా పర్యటన

విశాలాంధ్ర-శ్రీకాకుళం టౌన్ : విశాఖ స్టీల్ ప్లాంట్ ప్రైవేట్ ఆపకపోతే మోడీ పర్యటన అడ్డుకుంటాం యువజన కాంగ్రెస్ రాష్ట్ర అధ్యక్షుడు లక్కరాజు రామారావు పేర్కొన్నారు. శ్రీకాకుళం జిల్లా డిసిసి కార్యాలయంలో శనివారం జరిగిన పత్రిక విలేకరుల సమావేశంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర యువజన కాంగ్రెస్ జాతీయ కార్యదర్శి మరియు ఆంధ్ర ప్రదేశ్ ఇన్‌చార్జ్ మమతా నాగిరెడ్డి, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర యువజన కాంగ్రెస్ అధ్యక్షులు లక్కరాజు రామారావు, డిసిసి అధ్యక్షులు అంబటి కృష్ణారావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా రాష్ట్ర యువజన కాంగ్రెస్ అధ్యక్షులు రామారావు మాట్లాడుతూ వైజాగ్ స్టీల్ ప్లాంట్ ప్రైవేటీకరణ ఆపకపోతే మోడీ పర్యటన అడ్డుకుంటామని అన్నారు. యూత్ కాంగ్రెస్ జాతీయ కార్యదర్శి మమతా నాగిరెడ్డి మాట్లాడుతూ పారిశ్రామికవేత్త అదాని చేసిన అవినీతికి అరెస్టు చేయాలని డిమాండ్ చేశారు. శ్రీకాకుళం జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు అంబటి కృష్ణారావు మాట్లాడుతూ 2029 లో రాహుల్ గాంధీ ప్రధానమంత్రి చేయడమే లక్ష్యంగా అందరూ పని చేయాలన్నారు. అనంతరం శ్రీకాకుళం జిల్లా యూత్ కాంగ్రెస్ అధ్యక్షులుగా డాక్టర్ పూడి కిరణ్ కుమార్ కి నియామక పత్రం అందించారు. ఈ కార్యక్రమంలో శ్రీకాకుళం జిల్లా కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జ్ గాదం వెంకట త్రినాధరావు, రెల్ల సురేష్, వెంకన్న నాయుడు, మజ్జి త్రినాధరావు, వెంకటరమణ, మధుసూదన్ రావు, వెంకట్‌నాయుడు, ఈశ్వరి ,మామిడి సత్యనారాయణ, అప్పారావు, సాయి రాజేష్ తదితరులు పాల్గొన్నారు.